WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 09 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 130
పేజీలు: 08 | వెల: రూ.2:00



## సౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

న్యూఢిల్లీ,మే8(సాక్ష్యం):
భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు ఢిల్లీకి వచ్చి రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మ

మిగతా 2 లో..



## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

109 దేశాల నుంచి కంటెస్టెంట్స్ రాక

హైదరాబాద్,మే8(సాక్ష్యం):
ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే

మిగతా 2 లో..







# ధీటైన జవాబు

## పాకిస్థాన్‌పై దాడులు మొదలుపెట్టిన భారత్

- లాహెూర్, సియెూల్‌కోట్‌పై ప్రతిదాడి
- పాకిస్తాన్ నగరాల్లో సైరన్‌ల మోత
- భారత్ దాడిలో 8 క్షిపణులు, 16 డ్రోన్లు ధ్వంసం!
- పాక్‌లో రక్షణ వ్యవస్థలు ధ్వంసం చేసి భారత్
- కరాచీ ఓడరేవు సమీపంలో పేలుళ్లు
- భారత్ దాడుల్లో ఇస్లామాబాద్ సర్వనాశనం
- అజ్ఞాతంలోకి పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్!
- సైనిక స్థావరాలపై దాడి చేయడానికి పాక్ ప్రయత్నాలు
- విజయవంతంగా తిప్పికొట్టిన భారతదేశం
- పఠాన్‌కోట్ సెక్టార్‌లో పాకిస్థాన్ ఫైటర్ జెట్ల కూల్చివేత
- పాక్ పైలెట్‌ను అదుపులోకి తీసుకున్న భారత సైన్యం
- రెడ్ అలర్ట్‌లో ఉన్న రాజస్థాన్ సరిహద్దు జిల్లాలు
- రెండు దేశాల మధ్య భీకర యుద్ధ వాతావరణం

న్యూఢిల్లీ,మే8(సాక్ష్యం):
పాక్ దాడులతో కౌంటర్ అటాక్ స్టార్ట్ చేసింది భారత్. పాకిస్తాన్‌లో లాహెూర్, సియెూల్‌కోట్‌తో పాటు ఇస్లామాబాద్, బహల్‌వాల్‌పూర్‌లోనూ దాడులు చేసింది. భారత్ మాత్రం ఏకంగా ఆ దేశంలోని కీలక నగరాల్లోకి వెళ్లి దాడులు చేస్తోంది. ఇప్పటికే చాలా నగరాలను టార్గెట్ చేసుకొని విధ్వంసం చేసింది. ఇప్పుడు లాహెూర్‌లో డ్రోన్ దాడి చేసింది భారత్. గురువారం సాయంత్రం నుంచి సరిహద్దు వద్ద పాకిస్థాన్ చేస్తున్న దాడులకు అదే స్థాయిలో జవాబు చేస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్తాన్ వరుస డ్రోన్ దాడుల తర్వాత భారత్ ఈ దాడి చేసింది. పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ లో తమ ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ విమానం కూలిపోయిందని పాకిస్తాన్ వైమానిక దళం ప్రకటించింది. కయ్యానికి కాలుదువ్విన పాకిస్థాన్‌ను పూర్తిగా నాశనం చేసేందుకు భారత్ సైనిక చర్యకు దిగింది. దీంతో పాకిస్థాన్ బెంబేలెత్తిపోతోంది.ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్ తుక్కుతుక్కు అయినటు

మిగతా 2 లో..

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

న్యూఢిల్లీ,మే8(సాక్ష్యం):
ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా,

మిగతా 2 లో..



## పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా?

శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో?

పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో

ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు

గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం

పాక్ దేనికి సరైన సమాధానం ఇవ్వలేక పోయింది

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి

న్యూఢిల్లీ,మే8(సాక్ష్యం):
పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు

మిగతా 2 లో..

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- జమ్మూ లక్ష్యంగా పాక్ దాడులు
- గుజరాత్ ఖావ్డా వద్ద డ్రోన్ పేలుడు
- అప్రమత్తం అయిన భద్రతా బలగాలు
- సమర్థంగా తిప్పికొట్టిన రక్షణ దళాలు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణ!
- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా భారత్‌దాడులు
- దాడులతో బెంబేలెత్తుతున్న పాక్
- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం

న్యూఢిల్లీ,మే8(సాక్ష్యం):
భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన

మిగతా 2 లో..

## ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం

కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి

న్యూఢిల్లీ,మే8(సాక్ష్యం):
ఆపరేషన్ సిందూర్‌లో భారత్ చిరకాల ప్రతీకారం కూడా తీరింది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ-814 హైజాక్‌కు మాస్టర్‌మైండ్, జైషే ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అజహర్ కూడా హతమయ్యాడు. బహావల్‌పుర్‌లోని మర్కజ్ సుబాన్ కాంప్లెక్స్‌పై భారత్ విరుచుకుపడింది. ఈ దాడిలో జైషే మొహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు కలిపి 14 మంది మరణించారు. వీరిలో రవూఫ్ అజహర్ కూడా ఉన్నట్లు- తెలుస్తోంది.

మిగతా 2 లో..



## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన

పాల్గొన్న నలుగురు మంత్రులు



ఖమ్మం,మే8(సాక్ష్యం):
ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల

మిగతా 3 లో..

## ఉగ్రవాదాన్ని ఎగదోస్తే మీకు నూకలు చెల్లినట్లే

- భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే
- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ

హైదరాబాద్,మే 8(సాక్ష్యం):
ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం

మిగతా 3 లో..




## హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే

పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

చెరువులను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టేది లేదు

హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రారంభంలో సీఎం రేవంత్




హైదరాబాద్,మే8(సాక్ష్యం):
హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా

మిగతా 3 లో..

# సంపాదకీయం

## పివోకె స్వాధీనంతో పాక్‌కు బుద్ధిచెప్పాలి !

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

## పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా?

మొదటిపేజీ తరువాయి..




ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు. ముంబై సహా భారత్ లో జరిగిన పలు దాడులపై పాక్ హస్తం ఉందన్నారు. ఉగ్రవాదుల డిఎన్‌ఎ రికార్డులు, వారి అడ్రస్సులు పాక్‌కు అందించామని.. కానీ పాకిస్తాన్ ఏ అంశంలోనూ స్పందించేదని పేర్కొన్నారు. పాక్ ఏ తీవ్రతతో దాడి చేసిందో అదే తీవ్రతతో ప్రతిదాడి చేశామన్నారు. ఉగ్రసంస్థ గురించి ఐరాసకు పూర్తి సమాచారం ఇచ్చామని తెలిపారు. పాక్ పౌరులు తమ టార్గెట్ కాదని కేవలం ఉగ్రస్థావరాలు మాత్రమే టార్గెట్ చేశామని విక్రమ్ మిస్రీ వివరించారు.

# ధీటైన జవాబు

మొదటిపేజీ తరువాయి..

ట సమాచారం. ఈ దాడులను తట్టుకోలేక భారత్‌ను ఎదుర్కోలేక పాకిస్థాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ దేశం విడిచి పోరిపోవడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. ప్రత్యేక చార్టెడ్ ఫ్లైట్‌లో దేశం విడిచి వెళ్లిపోయేందుకు ఆయనకు సహాయక సిబ్బంది హెల్ప్ చేస్తున్నట్టు పాకిస్థాన్ నుంచి వార్తలు వస్తున్నాయి. గురువారం నాడు భారత్, పాకిస్తాన్ మధ్య కొత్త ఘర్షణలు ప్రారంభమయ్యాయి. డ్రోన్ దాడులు, క్షిపణి దాడులు, సరిహద్దు ప్రాంతాల్లో బ్లాక్అవుట్‌లు జరిగాయి. ఉగ్రదాడుల నేపథ్యంలో కరాచీ ఓడరేవు ప్రాంతం సమీపంలో పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. దీంతో భారత నావికాదళం అలర్ట్ అయింది. అరేబియా సముద్రంలో కీలకమైన అస్త్రాలను రెడీ చేసింది. కార్యాచరణ సంసిద్ధతను కొనసాగించడానికి పశ్చిమ నావికాదళం %×చీూ% విక్రాంత్, డిస్ట్రాయర్లను మోహరించిందని తెలుస్తోంది. భారతదేశ క్షిపణి రక్షణ వ్యవస్థలు పాకిస్తాన్‌కు చెందిన ఒక %ఖీ%-16, రెండు %జీఖీ%-17 యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. అంతకుముందు, పాకిస్తాన్ భారతదేశంలోని అనేక ప్రదేశాలపై దాడులు చేయడానికి ప్రయత్నించింది. వాటిని భారతదేశ వైమానిక రక్షణ వ్యవస్థలు విఫలం చేశాయి. గురువారం రాత్రి పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో భారతదేశ పశ్చిమ సరిహద్దుల్లోని వివిధ ప్రదేశాలను అటాక్ చేయడానికి ప్రయత్నించింది. కానీ అది విజయవంతం కాలేదని భారత సైనిక అధికారులు తెలిపారు.జమ్మూ, పఠాన్‌కోట్ , ఉధంపూర్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నించిందని అధికారులు తెలిపారు. పాకిస్తాన్ డ్రోన్‌లను భారత సాయుధ దళాలు సమర్థవంతంగా నేలమట్టం చేశాయని.. వివరించారు.



బుధవారం రాత్రి కూడా అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, అడంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్‌లై, భుజ్‌లను లక్ష్యంగా చేసుకుని పాక్ సైన్యం దాడికి పాల్పడిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే భారత్ పాక్ కుటిల యత్నాలకు చెక్ పెట్టింది.మంగళవారం రాత్రి భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె), పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు చేసిన తర్వాత పాకిస్తాన్ కౌంటర్ అటాక్ ప్రయత్నాలు చేసింది. కానీ భారత్ దాయాది దేశాన్ని నిలువరించింది.“మే 7-8 రాత్రి, పాకిస్తాన్‌%శొ% ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తరలై, భుజ్ ప్రాంతాల్లో సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోని డ్రోన్లు, క్షిపణులను ప్రయత్నించింది” అని మంత్రిత్వ శాఖ తెలిపింది. “వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ %ఖూూ% (మానవరహిత విమాన వ్యవస్థ) గ్రిడ్, వాయు రక్షణ వ్యవస్థలు నేలమట్టం చేశాయని” అని ఒక ప్రకటనలో వెల్లడించింది. పాక్ ఉగ్రవాదుల తరహాలో దాడులు చేస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని విమానయాన శాఖ సూచించింది. విమానాశ్రయ టెర్మినల్ భవనాల్లో సందర్శకులను అనుమతించవద్దని నిర్దేశించింది. మరోవైపు సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూకశ్మీర్, రాజస్థాన్, పంజాబ్‌ల్లో హైఅలర్ట్ ప్రకటించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనా సిద్ధంగా ఉండాలని సూచించింది. జమ్మూకశ్మీర్ లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడింది. ముఖ్యంగా జమ్మూలోని విమాశ్రయమే లక్ష్యంగా డ్రోన్‌లను ప్రయోగించింది. భిష్ణా, ఆర్‌ఎస్ పురా, సాంబా, పూంచ్, కథువా ప్రాంతాల్లో షెల్లింగ్ దాడులు చేసింది. అయితే ఈ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. పెరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా అఖ్నూర్, కిష్త్వార్, సాంబా, ఉధంపూర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. జమ్మూ జిల్లా వ్యాప్తంగా సైరన్లు మోగించారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు చేసింది.రాజస్థాన్‌లోని జైసల్మీర్‌లో పాక్ డ్రోన్ దాడులు చేయగా, వాటనిని భారత సైన్యం కూల్చేసింది. మరోవైపు రాజస్థాన్ లోని జైసల్మీర్, బికనేర్ సహా పలుప్రాంతాల్లో బ్లాక్అవుట్ ప్రకటించారు. పంజాబ్‌లోని అమృత్ సర్, జలంధర్, పఠాన్‌కోట్ సహా పలు ప్రాంతాల్లో (బ్లాక్అవుట్) విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పాక్ దాడులు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో అదనపు పారామిలటరీ బలగాలను పంజాబ్‌కు తరలిస్తున్నారు. పాకిస్థాన్ దాడులు చేపట్టిన నేపథ్యంలో, జరుగుతున్న పరిణామాలను భారత ప్రధాని నరేంద్ర మోదీ నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన మాట్లాడారు. మరోవైపు త్రివిధ దళాధిపతులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. మరోవైపు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సీడీఎస్, త్రివిధ దళాధిపతులతో పరిస్థితులను సమీక్షించారు.

## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు-పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా





ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ ÷-టసైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ



మొదటిపేజీ తరువాయి..

హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు-విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట



కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్థాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు-పాకిస్థాన్ ప్రకటించింది.

## సౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

మొదటిపేజీ తరువాయి..

ధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు- తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది.



ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటు-వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి.. తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూఢిల్లీకి వచ్చారు.

## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

మొదటిపేజీ తరువాయి..

అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు-, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ



రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.

## ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం

మొదటిపేజీ తరువాయి..

ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతడి భార్య సహా పలువురు మృతి చెందినట్లు- చెబుతున్నారు. రవూఫ్ అజహర్ పలు ఉగ్రదాడుల్లో నిందితుడు. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక జర్నలిస్టు డేనియల్ పెర్ల్ హత్యలో ఇతడు కూడా ఉన్నాడు. 2002లో ఉగ్రవాదంపై రీసెర్చి చేస్తున్న పెర్ల్ కొంత



మంది మతపెద్దలను కలిసేందుకు పాక్‌లోని కరాచీకి వెళ్లాడు. కాందహార్ హైజాక్ సందర్భంగా ఉగ్రవాదులు విడిపించిన ఒమర్ షేక్ ఓ హోటల్ నుంచి పెర్ల్‌ను కిడ్నాప్ చేసి హత్య చేశాడు. 1999లో జరిగిన ఐసీ814 విమాన హైజాక్‌లో కూడా రవూఫ్ అజహర్ హస్తం ఉంది. ఐదుగురు పాక్ ఉగ్రవాదులు నేపాల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు చేర్చారు. అక్కడి నుంచి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. భారత జైళ్లలో ఉన్న మసూద్ అజహర్, అహ్మద్ ఒమర్ సయీద్ షేక్, ముస్తాక్ అహ్మద్ జర్గర్ అనే ఉగ్రవాదులను విడిపించుకొని తీసుకెళ్లారు. ఆ తర్వాతే మసూద్ అజహర్ జైషే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. ఇక 2001లో జరిగిన పార్లమెంట్‌పై దాడి, 2016లో పఠాన్ కోట్ దాడి, 2019లో పుల్వామా బాంబింగ్ వంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ ప్రమేయం ఉంది. ప్రస్తుతం జైషే మొహమ్మద్ కీలక కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## పూర్తిస్థాయి యుద్ధం వస్తే భారత్‌దే విజయం

### అమెరికన్ మాజీ పైలట్ డేల్ స్టార్క్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే 8(సాక్ష్యం): పాక్‌తో యుద్ధంలో భారత్‌దే విజయం అంటూ అమెరికా ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఓ మాజీ పైలట్ నెట్టింట పెట్టిన పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. డేల్ స్టార్క్ అనే మాజీ పైలట్ గురువారం ఈ పోస్టు నెట్టింట పంచుకున్నారు. భారత్ గెలుపుపై తన మొత్తం డబ్బును పందెం కాసేందుకు సిద్ధమేనని అన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలను కచ్చితమైన మిసైల్ దాడులతో ధ్వంసం చేసింది. అయినా బుద్ధి తెచ్చుకోని పాక్ ప్రస్తుతం సరిహద్దు వెంబడి కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో పరిస్థితులు ముదిరితే ఎలా అన్న చర్చ మొదలైంది. ఈ విషయంపై డేల్ స్టార్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్, పాక్ పైలట్లు– ఇద్దరితోనూ నేను గతంలో కలిసి పనిచేశా. ఈ పరిస్థితి ముదిరితే మాత్రం భారత్‌కే విజయం దక్కుతుందని నా అభిప్రాయం అని పేర్కొన్నారు. డేల్ కామెంట్స్‌కు పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పాక్ వద్ద అమెరికాకు చెందిన ఎఫ్–16, చైనాకు చెందిన జేఎఫ్–17 విమానాలు ఉంటే భారత్ వద్ద ఫ్రాన్స్‌కు చెందిన అత్యాధునిక రఫేల్ విమానాలు ఉన్నాయి. 4.5 తరం యుద్ధ విమానమైన రఫేల్.. భారత యుద్ధ విమానాల్లో అత్యాధునికమైనది. భారత ఉపఖండ పరిస్థితుల కోసం 13 ప్రత్యేక ఫీచర్లను కూడా రఫేల్‌కు జోడించారు. బియాండ్ విజువల్ రేంజ్ లక్ష్యాలను ధ్వంసం చేసే మెటియార్ మిసైల్స్, ఎల్రక్టానిక్ యుద్ధరీతులకు ఉద్దేశించిన సాధనాలు, గొప్ప సామర్థ్యం కలిగిన రాడార్, కమ్యూనికేషన్ వ్యవస్థలు ఈ విమానంలో ఉన్నాయి. ఫలితంగా యుద్ధ సమయాల్లో అత్యంత సమర్థవంతంగా ఈ విమానాలు తమ లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక హామర్ బాంబ్స్, స్కాల్ప్ మిసైల్స్‌తో రఫేల్ యుద్ధ విమానాలు శత్రుదేశ మూలమూలాల ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక పాక్‌కు ఎఫ్–16లు విక్రయించేటప్పుడే అమెరికా ఎన్నో ఆంక్షలు విధించింది. భారత్‌పై ఈ విమానాలను వాడొద్దని స్పష్టం చేసింది. ఎఫ్–16ల వినియోగంపై వేయి కళ్లతో నిఘా పెట్టింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న పాక్‌కు ఎఫ్–16ల నిర్వహణ కష్టంగా మారింది. దీంతో, ఎఫ్–16 అన్ని అవసరాలకు వినియోగించుకోలేని పరిస్థితుల్లో పాక్ ఇరుక్కుపోయింది. జేఎఫ్ –17 యుద్ధ విమానాలు ఉన్నప్పటికీ వీటి సామర్థ్యం రఫేల్‌తో పోలిస్తే పరిమితమేనని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఆయుధాలు మోసుకెళ్లే సామర్థ్యం, యుద్ధసమయాల్లో శత్రువుల దాడుల నుంచి తప్పించుకోవడం, సుదూరాన లక్ష్యాలను ధ్వంసం చేసే సామర్థ్యంలో జేఎఫ్–17 రఫేల్‌తో పోలిస్తే వెనకబడే ఉంటోంది.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

### హెలికాప్టర్ కూలి ఆరుగురు పర్యాటకుల మృతి

డెహ్రాడూన్,మే8(సాక్ష్యం): ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో వెళ్తున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో



ఆరుగురు పర్యాటకులు మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఒక ప్రైవేటు– హెలికాప్టర్ గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హెలీకాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు. వారిలో ఆరుగురు మృతి చెందగా.. ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు, సహాయక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

# ఉగ్రవాదాన్ని ఎగదోస్తే మీకు నూకలు చెల్లినట్లే



మొదటిపేజీ తరువాయి..

తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు– పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ– సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళు లర్పించారు.

అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళు లర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు– మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు– పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.



# హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే



మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను



కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు–కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ–ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు– ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు– పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.


**CHANGE OF NAME**

I PYDIPALLY R K V SARMA alias PYDIPALLY RAMA KRISHNA VENKATACHALA SARMA S/O P V B K Rao, R/O 2-2-1130/1, Flat No. 3, Digavalli Mansion, Musheerabad, New Nallakunta, Hyderabad, Andhra Pradesh - 500044, have changed my name and shall hereafter be known as SARMA PYDIPALLY.


# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు– ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు– ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైె విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు– చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ– వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. త్వర్లోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ–వర్ సెంటర్ ఏర్పాటు– చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజినల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు– చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు– చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు– చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్స్‌లు విద్యార్థులకు అందుబాటు–లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు–లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.





**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (CIN: L65110GJ1993PLC020769)**

స్ట్రక్చర్డ్ అసెట్స్ గ్రూప్, కార్పొరేట్ ఆఫీస్, "యాక్సిస్ హౌస్", సి-2, 7వ అంతస్తు, వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400025.
మొబైల్:.- +91-9776685888, www.axisbank.com

**చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 (2) నిబంధనతో చదవబడినఅండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002కింద చరాస్తులు/ఆస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత గ్యారంటర్(లు)/తనఖాదారు(లు)/యజమాని(లు)లకు అంటే **శ్రీ చావ సురేష్ బాబు, శ్రీమతి పి.చంద్రకళ, శ్రీ. విజేందర్ రెడ్డి, జి. హరిహర రావు, ఎస్. సురేంద్ర, ఎస్. పాపయ్య, రవి కైలాస్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రాండ్యూర్ పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, బడావో హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, పారా హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, రెబ్బీ హైడ్రో పవర్ ప్రైవేట్ లిమిటెడ్, కోస్టల్ ట్రాన్స్‌నేషనల్ వెంచర్ లిమిటెడ్ మరియు M/s. కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్** క్రింద వివరించిన చరాస్తులు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ అంటే సెక్యూర్డ్ క్రెడిటర్ కు హైపోథెకేటెడ్/ చార్జ్ చేయడం జరిగింది. దీనిని **28.05.2025న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది" మరియు "నో రికోర్స్ బేస్"** వాటిపై విక్రయించబడతాయి. **07.09.2018 నాటికి రూ. 650,96,55,537/- (రూపాయలు ఆరు వందల యాభై కోట్ల తొంబై ఆరు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే)** రికవరీకి మరియు **08.09.2018 నుండి** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అంటే పైన పేర్కొన్న రుణగ్రహీత/ గ్యారెంటర్(లు)/ తనఖాదారు(లు)/యజమాని(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటర్ కు చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటు ప్రకారం అమ్మడం జరుగుతుంది. రిజర్వ్ ధర ఇలా ఉంటుంది:

**ప్రాపర్టీ వివరాలు**

**రెండు టన్నెల్ బోరింగ్ యంత్రాల సంఖ్య (2 TBMలు) BMRCL పీన్యా డిపో, పీన్యా, బెంగళూరులో-560058, కర్ణాటకలో ఉంచబడింది. సైట్ యొక్క Google కోఆర్డినేట్స్:** Latitude: 13.040859 North, Longitude: 77.535964 East.

**రిజర్వ్ ధర -** 10,00,00,000 (రూపాయలు పది కోట్లు మాత్రమే)

**ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) -** 1,00,00,000 (రూపాయలు ఒక కోటి మాత్రమే)

**బిడ్ మరియు EMD సమర్పించడానికి చివరి తేదీ -** 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరుతో ముంబైలో చెల్లించదగిన డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్, మే 27, 2025న సాయంత్రం 5.00 గంటలలోపు ఈ క్రింది చిరునామాకు సమర్పించాలి:- శ్రీ శాశ్వత చక్రవర్తి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 7వ అంతస్తు, "యాక్సిస్ హౌస్", వాడియా ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, వర్లి, ముంబై - 400 025. మొబైల్: +91 9776685888

**ఆస్తి తనిఖీ -** అధీకృత అధికారి ముందస్తు అనుమతితో **మే 20, 2025న** మధ్యాహ్నం 12.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు.

**ఇ-వేలం తేదీ మరియు సమయం -** మే 28, 2025, సాయంత్రం 4.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు. చివరి ఐదు నిమిషాల్లో బిడ్‌లు దాఖలు చేసిన సందర్భంలో ఇ-వేలం తేదీ మరియు సమయం ఒక్కొక్కరికి ఐదు నిమిషాల ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.axisbank.com/ auction-notices మరియు/లేదా https://axisbank.auctiontiger.net లో అందించిన లింక్‌ను చూడండి.

**తేది - 09-05-2025, ప్రదేశం- ముంబై** **సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**



**CAN FIN HOMES LTD**

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి కార్యాలయం: #5-122, అనుటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా-500092
Mobile: 7625079230, E-Mail:ghatkesar@canfinhomes.com

**డిమాండ్ నోటీస్**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం. 54 ఆఫ్ 2002) సెక్షన్ 13(2) క్రింద**

**To,**

1. **శ్రీమతి పుడతు కవిత (రుణగ్రహీత) భర్త. పుడతు ప్రదీప్,** ఇం.నం. 14-12, సంజీవ నగర్, ఆత్మకూర్ మండలం, మహబూబ్‌నగర్, తెలంగాణ-509131
2. **శ్రీ పుడతు ప్రదీప్ (సహ-రుణగ్రహీత) తండ్రి పుడతు పాండు రంగయ్య,** ఇం.నం. 14-12, సంజీవ నగర్, ఆత్మకూర్ మండలం, మహబూబ్‌నగర్, తెలంగాణ-509131

నంబర్ 1 & 2 మీలో నంబర్ 1 కి చెందిన కింది ఆస్తిని తనఖా ఉంచడం ద్వారా మా బ్రాంచ్ నుండి గృహ రుణం పొందారు. **05.05.2025** నాటికి మీ నుండి **రూ. 29,42,075/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల నలభై రెండు వేల డెబ్బై ఐదు)** మొత్తం కాంట్రాక్ట్ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీతో సహా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సి ఉంది.

**తనఖా పెట్టిన ఆస్తి వివరాలు**

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం (గతంలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం), మీర్‌పేట్ మున్సిపాలిటీ, మీర్‌పేట్ గ్రామం, ప్రశాంతి హిల్స్ వద్ద సర్వే నం. 43, ప్లాట్ నెం. 40/aలో సుజా హోమ్స్‌లోని రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. 202, కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా 1100 చదరపు అడుగుల బిల్ట్ అప్ వైశాల్యంతో పాటు మొత్తం 492.5 చదరపు గజాలలోని 27.3 చదరపు గజాలు లేదా 22.82 చదరపు మీటర్ల విభజింపబడని వాటా. సరిహద్దులు: **ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై.

SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13 (2) కింద మీలో నంబర్ 1 & 2 కు రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపబడింది, కానీ అది అందించబడకుండానే తిరిగి ఇవ్వబడింది. అందువల్ల, ఆ చట్టం ప్రకారం దిగువ సంతకందారు ఈ నోటీసులను పేర్కొన్న రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. అందువల్ల ఈ పేపర్ ప్రచురణ. మీరు మంజూరు నిబంధనలను ఇక్కడ పాటించడంలో విఫలమైనందున, NHB మార్గదర్శకాల ప్రకారం ఖాతా 01.05.2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు 06.05.2025 నుండి ఒప్పంద వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మిమ్మల్ని కోరడం జరుగుతుంది, లేకుంటే పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి దిగువ సంతకందారు SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, రుణగ్రహీతలు / హామీదారులు సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాము.

**తేది: 05.05.2025** **సం/- అధీకృత అధికారి**
**ప్రదేశం: హైదరాబాద్-ఘట్‌కేసర్** **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్.**



**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ. మున్నూరు వినోద్ కుమార్ తండ్రి: శ్రీ. లేట్ మల్లేశం,** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం, మల్కాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 201/పిలో, నం.19 దక్షిణ భాగం, వైశాల్యం 31.1 చదరపు గజాలు మరియు ఓపెన్ ప్లాట్ నెం.18 ఉత్తర భాగం, వైశాల్యం 31.1 చదరపు గజాలు, మొత్తం వైశాల్యం 62.2 చదరపు గజాలు లేదా 51.9 చదరపు మీటర్లు, **ఋణం పొందుటకు,** సంగారెడ్డికి **చెందిన దరఖాస్తు** కలిగిన దానిని క్యాన్ఫిన్ హోమ్స్ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 21.10.2022 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 10309/2022, రిజిస్టర్డ్ ఆఫీస్ సదాశివపేట లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నవి. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యువెంట్ ను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్నవ్యక్తి/ వ్యక్తులతో వ్యవహరించ రాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్ తో ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు. సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మా రెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
**క్యాన్ఫిన్ హోమ్స్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంటి నం. 11-13-194/1/4,**
**ప్లాట్ నం.5, రోడ్ నం. 3,**
**గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట,**
**రంగారెడ్డి జిల్లా-500035**
**ఫోన్ నం. 6301426732**



**బహిరంగ ప్రకటన**

న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ.గద్దం దేవిప్రసాద్ తండ్రి: గద్దం ప్రభాకర్,** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం, జలాల్పూర్ గ్రామంలో ఉన్న గ్రామ కంఠం ఇల్లు, సర్వే నెం. 51లో నం.3-52 (అసెస్మెంట్ నెం.199) కలిగి ఉంది, అన్నీ 140 చదరపు గజాలు లేదా 117.04 చదరపు మీటర్లకు సమానం, ఆర్.సి.సి. 200 చదరపు అడుగుల విస్తీర్ణం, **ఋణం పొందుటకు,** ఎల్.బి.నగర్ కి **చెందిన దరఖాస్తు** కలిగిన దానిని హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యువెంట్లలో (1) 27.11.2012 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 5803/2012, రిజిస్టర్డ్ ఆఫీస్ బీబీనగర్ లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నవి. విచారణలో ఒరిజినల్ కనిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్ ను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్నవ్యక్తి/ వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడి యున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్ తో ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.
సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినముల లోపుగా దిగువ సంతకం దారుకు తెలియ చేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మా రెడ్డి, ప్యానల్ అడ్వకేట్**
**క్యాన్ఫిన్ హోమ్స్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంటి నం. 11-13-194/1/4,**
**ప్లాట్ నం.5, రోడ్ నం. 3,**
**గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట,**
**రంగారెడ్డి జిల్లా-500035**
**ఫోన్ నం. 6301426732**

## మంచుప్పల గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మంచుప్పల గ్రామంలో గురువారం నిర్వహించిన గంగమ్మ తల్లి జాతర కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానంపై వారు జాతర వేడుకలకు హాజరయ్యారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి జాతరలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేవి. ప్రత్యేకించి కురుమ యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లి జాతర నిర్వహించడం. అభినందనీయం,అని పేర్కొన్నారు.. స్థానిక ప్రజలతో జరిపిన సంభాషణలో వారు గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్, మహిళల



సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. సమస్యలు, వినతులు స్వీకరించిన వారు, వీటిని ఎమ్మెల్యే గారి ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..కులాల ఆధారంగా వివిధ వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. కులాల పరంగా సామాజిక, ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది, అని ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. జాతర అనంతరం కురుమ యాదవ మహిళలతోపాటు పెద్దలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, యూత్ అధ్యక్షులు హరీష్, భాస్కర్, రమేష్, యకన్న, మెదరపు సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి మే 8 (సాక్ష్యం న్యూస్):
పదవ తరగతిలో 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే మల్కాజిగిరి మే 8 (సాక్ష్యం న్యూస్) మల్కాజ్గిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల బాలురు, బాలికలు, నేరేడుమెట్, మౌలాలి, ప్రొబేల్స్, పాఠశాలలలో పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను శాలువాలతో సత్కరించి, అభినందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు కరెంట్ బిల్లు జీరో వచ్చే విధంగా చూడాలని, స్థానికంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లలో మౌలిక వసతులు కల్పిస్తే అక్కడి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరే అవకాశాలు ఉన్నాయని డబుల్ బెడ్ రూమ్ లకు మౌలిక వసతులు



కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి 500 పైగా సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేసి, ఉన్నత చదువులు అవరోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, ప్రభుత్వ పాఠశాలల ప్రధాన అధ్యాపకులు సురేష్, సరస్వతి, వెంకటరమణ, విజయ కుమారి, కిరణ్మయి, దమయంతి, సింధు కాలేజ్ ప్రిన్సిపల్ మల్లికార్జున్, ప్రొఫైల్స్ స్కూల్ ప్రిన్సిపల్ హిందూమతి, వినూత్న, బి ఆర్ ఎస్ నాయకులు రావుల అంజయ్య జే ఏ సి వెంకన్న, ఏకే మురుగేష్ మేకల రాము యాదవ్, రమేష్, లక్ష్మి, ఉపేందర్, బాబు, శివ కుమార్, వెంకటేష్ , పిట్టల శీను, బాలరాజు, నర్సింగ్ రావు, ఓం రాజ్, శ్రీకాంత్, మురళి నాయుడు, సాయి గౌడ్, సుమన్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో అంకిత భావంతో పనిచేసి, జెండా మోసిన కార్యకర్తలకు తప్పకుండా పదవులు లభిస్తాయి: ఎమ్మెల్యే

కంటోన్మెంట్ ఏప్రిల్ 8 (సాక్ష్యం న్యూస్):
కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 2 కు చెందిన నాయకులు ఈ రోజు ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసంలో కలిసి పార్టీ లోని వివిధ పదవుల కోసం దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పదవులు ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన కార్యకర్తల కఠోర శ్రమకు ఫలితం అని, పార్టీ పట్ల అంకితభావం, నిష్ఠతో కూడిన పనితనానికి లభించే గౌరవం అని, ప్రజా సేవలో మరో అడుగు ముందుకు వేసే అవకాశం అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. కంటోన్మెంట్ నియోజకవర్గం లోని ఇతర వార్డుల నుంచి కూడా ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ అప్లికేషన్లు అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



## కొత్తపేటలోని ఆర్కె పురంలో తమ మొదటి శాఖను ప్రారంభించిన లక్ష్మీస్ సలోన్ & అకాడమీ

హైదరాబాద్(సాక్ష్యం):
Hyderabad: 08th May, 2025: కొత్తపేటలోని ఆర్కె పురంలో లక్ష్మీస్ సలోన్ & అకాడమీ తమ మొదటి శాఖను ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి నాయకుడు శ్రీ సోమ రంగారెడ్డి, ఆర్కె పురం డివిజన్ కార్పొరేటర్ శ్రీ రాధా ధీరజ్ రెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ శ్రీ ఎన్. పవన్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు శ్రీ డి. భాస్కర్ రెడ్డితో పాటుగా లక్ష్మీస్ సలోన్ & అకాడమీ భాగస్వాములు శ్రీ నగేష్, శ్రీమతి లక్ష్మి కూడా హాజరయ్యారు.



సెలబ్రిటీలు మరియు వర్ధమాన తారలకు ఆకర్షణీయమైన గ్రూమింగ్ సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిన ఈ సలోన్ , ఆకర్షణీయమైన మరియు ట్రెండీ హెయిర్ కేర్, స్కిన్, బాడీ కేర్ సేవలు మరియు సౌందర్య సేవలు సహా, `హెయిర్ ఫారమ్‌లు , హెయిర్ కలరింగ్, హెయిర్ స్టైలింగ్, మానిక్యూర్, బ్రైడల్ మేకప్, హెయిర్ గ్రూమింగ్ వంటి గ్రూమింగ్ సేవలు అందిస్తుంది. కస్టమర్ వయస్సును బట్టి ఫేషియల్స్ అందించడంతో పాటు, ఈ సలోన్ మూలికలు మరియు పండ్లు, గులాబీ రేకులు , శాస్త్రీయ స్ట్రోక్ ఫేషియల్స్ ఉపయోగించి ఫేషియల్స్ అందిస్తుంది. అత్యున్నత నైపుణ్యం కలిగిన నిపుణుల బృందంతో కూడిన ఈ అవుట్‌లెట్ హైదరాబాద్‌లో అత్యుత్తమ తరగతి సేవలను అందిస్తుందని సంస్థ వ్యవస్థాపకురాలు లక్ష్మి అన్నారు. ఆధునిక, విలాసవంతమైన సౌకర్యాలతో పాటు, బ్లష్ హెయిర్‌కట్‌లు, కలర్, టెక్స్చరైజింగ్ సేవలు, షాంపూలు, బ్లో డ్రైలు, ఫార్మల్ స్టైలింగ్, కండిషనింగ్ ట్రీట్‌మెంట్‌లు, ఎక్స్‌టెన్షన్‌లు మరియు హెయిర్ రిమూవల్ సేవలతో పాటు షాంపూ, కండిషనింగ్ , వాక్సింగ్ సేవల సమయంలో అంతిమ విశ్రాంతి కోసం ప్రైవేట్ వాష్ హౌస్ వంటి ప్రామాణిక సేవలను అందిస్తుంది.

ప్రశంసలు పొందిన సౌందర్యశాస్త్ర, కాస్మోటాలజిస్ట్ నిపుణురాలు శ్రీమతి లక్ష్మి. ఆమె జాతీయంగా, అంతర్జాతీయంగా పలు సర్టిఫికేట్ లను అందుకున్నారు. మైక్రో-బ్లేడింగ్ మరియు శాశ్వత మేకప్ రంగాలలో దుబాయ్, యుకె మరియు భారతదేశం దేశాలచే గుర్తింపు పొందింది. బ్యూటీ రంగంలో ఆమెకు 18 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది.
కొత్త సౌకర్యం హెయిర్ కేర్, స్కిన్‌కేర్, మేకప్ మరియు ఈస్తటిక్ ట్రీట్‌మెంట్‌లలో విస్తృత శ్రేణి ప్రీమియం సేవలను అందిస్తుంది, ఆధునిక పోకడలతో సాంప్రదాయ పద్ధతులను మిళితం చేస్తుంది. బ్యూటీ మరియు వెల్నెస్‌లో ప్రొఫెషనల్ కోర్సులను అందించే అకాడమీ కలిగివుంది, ఇది ఔత్సాహిక బ్యూటీషియన్లు మరియు మేకప్ ఆర్టిస్టులను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా లక్ష్మీస్ సలోన్ & అకాడమీ భాగస్వామి శ్రీమతి లక్ష్మి మాట్లాడుతూ, "కొత్తపేటలోని ఆర్కె పురంలోని అల్కాపురి కాలనీలో మా మొదటి శాఖను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరి జీవనశైలికి ఆ ఆకర్షణీయమైన స్పర్శను అందించడంలో ముఖ్యమైన పాత్ర హెయిర్ & బ్యూటీ సలోన్ పోషిస్తుంది. మేము మమ్మల్ని కేవలం సలోన్ గా మాత్రమే కాకుండా, ఒక అనుభవంగా భావిస్తాము. దానిని దృష్టిలో ఉంచుకుని మేము సహేతుక మైన ధరలతో ఉత్తమ సేవలను అందిస్తున్నాము. కస్టమర్ వయస్సును బట్టి ఫేషియల్స్ అందించడంతో పాటు, సలోన్ హెర్బల్స్ మరియు పండ్లు, గులాబీ రేకులు మరియు శాస్త్రీయ స్ట్రోక్ ఫేషియల్స్ ఉపయోగించి ఫేషియల్ సేవలను అందిస్తుంది.

విలువ పట్ల అమిత జాగ్రత్త కలిగిన వినియోగదారుల కోసం మేము పూర్తి శ్రేణి గ్రూమింగ్ పరిష్కారాలను అందిస్తున్నాము. వారు ట్రెండీ హెయిర్ కట్‌లు , కలరింగ్ సేవలు, పూర్తి చర్మ సంరక్షణ పరిష్కారాలు మరియు బ్రైడల్ ప్యాకేజీలను సరసమైన ధరలకు అందిస్తారు. మొత్తం కుటుంబానికి సరసమైన



ధరలకు స్టైలింగ్ సేవలను అందించడానికి సలోన్ బ్రాండ్ ప్రసిద్ధి చెందింది. ఈ వెంచర్ కేవలం అందం సేవల గురించి కాదు; ఇది విశ్వాసం నిర్మించబడిన, కెరీర్‌లు రూపుదిద్దుకున్న మరియు ప్రజలు తమ సంపూర్ణ ఉత్తమతను అనుభవించే స్థలాన్ని సృష్టించడం గురించి" అని అన్నారు.

లక్ష్మీస్ సలోన్ & అకాడమీ భాగస్వామి శ్రీ నగేష్ మాట్లాడుతూ, కొత్తపేటలోని ఆర్కె పురంలోని అల్కాపురి కాలనీలోని మా కస్టమర్లకు మా ప్రపంచ స్థాయి సేవలను అందించేందుకు ఈ సెంటర్ ప్రారంభించటం మాకు సంతోషంగా ఉందన్నారు. "లగ్జరీ సేవ మరియు నిర్మాణాత్మక విద్య యొక్క సమ్మేళనం మమ్మల్ని ప్రత్యేకంగా నిలిపింది. మేము నాణ్యత, పరిశుభ్రత మరియు నిరంతర ఆవిష్కరణలకు కట్టుబడి ఉన్నాము – ప్రతి క్లయింట్ మరియు విద్యార్థికి సంతృప్తి కలిగించే సేవలను అందిస్తాము " అని అన్నారు.

ఆహ్లాదకరమైన మరియు సొగసైన వాతావరణం, అనుభవజ్ఞులైన నిపుణులు , కస్టమర్ సంతృప్తి మరియు విద్యపై బలమైన దృష్టితో, లక్ష్మీస్ సలోన్ & అకాడమీ అందం మరియు వెల్నెస్ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయం

### పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలి

### మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కోదాడ మే8 (సాక్ష్యం)
నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి



వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు



మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రతి విభాగానికి అనుభావాజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది తెలివితేటలు కస్టమర్ ప్రాణాలను కాపాడాయి

హైదరాబాద్(సాక్ష్యం):
05/05/2025 నాడు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీ రామకృష్ణాపురం హైదరాబాద్ బ్రాంచ్ ఆన్‌సైట్ ATM నుండి డబ్బు డ్రా చేస్తుండగా, అతనికి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది, అతనికి చెమటలు పట్టాయి, అతని చేతులు మరియు కాళ్ళు మూడ్ స్వింగ్‌లో ఉన్నాయి మరియు తరువాత అతను అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సంఘటనా స్థలంలో ఉన్న ఇతర



కస్టమర్‌లు అతనికి సహాయం చేయడానికి ప్రయత్నించారు, కాని ఏమి జరిగిందో ఎవరికీ అర్థం కాలేదు. ఈ సందడితో బ్యాంకు ఉద్యోగులు బయటకు వచ్చి వెంటనే వివేకంతో కస్టమర్‌కు సాయం చేశారు. సహాయం చేసిన వారిలో ప్రముఖుడు శ్రీ వంగర శ్రీధర్ బాబు, సమయానుకూలంగా వివేకం ప్రదర్శించి ఖాతాదారునికి CPR అందించారు. CPR ఎలా ఇవ్వాలో అతనికి తెలుసు. CPR సమయంలో, క్లయింట్ వాంతి చేసుకున్నాడు మరియు శ్వాసనాళంలో చిక్కుకున్న విషయం బయటకు వచ్చింది మరియు క్లయింట్ యొక్క చెమట నెమ్మదిగా ఆరిపోతుంది మరియు క్లయింట్ తిరిగి స్పృహలోకి వచ్చాడు. బ్యాంకు సిబ్బంది అతడిని దాదాపు 30 నిమిషాల పాటు బ్రాంచ్‌లోనే కూర్చోబెట్టి శాంతింప జేశారు. అతను సంతృప్తి చెందినప్పుడు, అతను వైద్యుడిని సంప్రదించి అతన్ని వెళ్లనివ్వమని కస్టమర్‌కు సలహా ఇచ్చాడు. బ్యాంక్ సిబ్బంది యొక్క వివేకం మరియు సత్వర చర్య కారణంగా, ఒక ఖాతాదారుడి ప్రాణం రక్షించబడింది. ఈ ఘటన మొత్తం ఏటీఎంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయింది.
ఈ అభినందనీయమైన పనిని మెచ్చుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోటి ఏరియా ఏరియా హెడ్ శ్రీ సత్యం పలుగుల సింహయ్య, డిప్యూటీ ఏరియా హెడ్ శ్రీ ఎం మహేశ్వర స్వామి మరియు శ్రీ నంద్ కిషోర్ కుమార్ మరియు చీఫ్ మేనేజర్ శ్రీ నవనీత్ కుమార్ శాఖ సిబ్బందిని సత్కరించారు.

## ఆపరేషన్ సింధూర్ పై ప్రొఫెసర్ సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి



నర్సంపేట మే8 (సాక్ష్యం న్యూస్ ) :
ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు. నర్సంపేట పట్టణంలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుజాత తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటే సుజాతలాంటి కొంతమంది అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలుదేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపింది. కానీ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా అని అవేదన వ్యక్తం చేశారు. సీఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల అని విమర్శించారు. రాష్ట్రసీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని డిమాండ్ చేశారు. సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గం అని అన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫు డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న మెట్ పల్లి లో జరిగే బుద్ధ పూర్ణిమను విజయవంతం చేయండి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :
ఈనెల 12వ తేదీన జగిత్యాల జిల్లా మెట్పల్లిలో జరిగే 2587 బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఇత్వార్ పేట్ లింగన్న పిలుపునిచ్చారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుండి అనేకులు కదలి రావాలని.. అంబెడ్కర్ సంఘం జిల్లా కమిటీ పిలుపు నిచ్చిందని ఈ సభకు ముఖ్య అతిథులు.. మన గద్దర్ అన్న కూతురు .వెన్నెల,ప్రకృతి కవి జైరాజ్,మాస్టర్ జి, వస్తున్నారు ఆయన తెలిపారు అలాగే




ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచ శాంతి మార్గం గౌతమ బుద్ధుని బోధనల తోనే సాధ్యం అన్నారు. 12న జరిగే బుద్ధ పూర్ణిమ కు సంబంధించిన కరపత్రాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. జగిత్యాల జిల్లా బుద్దిస్ట్ సోసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు %ణ=% కాయితి శంకర్ ఘనంగా సన్మానించారు, ప్రజలకోసం అనేక సామాజిక కార్యక్రమాలను చేసినందుకు ఆయన సేవలను గుర్తించి డాక్టర్ ప్రధానం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం %ణతీ% అంబెడ్కర్ యువజన సంఘం ఆర్మూర్ నాయకులను నియామకం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ గా..కొంతం మురళి, ఆర్మూర్ మండల అధ్యక్షులు గా పింజ సుదర్శన్, మండల్ కార్యదర్శి గా కొంతం పూర్ణ చందర్ లను నియమించారు. ఈ కార్యక్రమం లో బాల్కొండ మండల్ అధ్యక్షులు ద్యావతి రవి, రాజు కాపు రాజన్న తదితరులు లు పాల్గొన్నారు.

## అవగాహనతోనే తలసేమియాకు చెక్

### డాక్టర్ రవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 8 (సాక్ష్యం న్యూస్)

ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం ఆరోగ్య సిబ్బంది తో అవగాహన ర్యాలీ, సమావేశం నిర్వహించడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ ఎర్ర రక్త కణాలలో ఉండే హిమోగ్లోబిన్ ను శరీరం తగినంతగా ఉత్పత్తి





చేయనప్పుడు ఏర్పడే రక్త వ్యాధినే తలసేమియా అంటారు. హిమోగ్లోబిన్ రక్తంలోని ఆక్సిజన్‌ను శరీరంలోని వివిధ భాగాలకు తీసుకు వెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఆల్ఫా, మరియు బీటా అనే రెండు ప్రోటీన్లతో ఏర్పడుతుంది. తలసేమియా వ్యాధిగ్రస్తుల్లో ఎముక మజ్జ (బోన్ మ్యారో) శరీరానికి కావాల్సిన హిమోగ్లోబిన్ లేదా ఎర్ర రక్త కణాలను తయారుచేయకపోవడంతో శరీరంలోని అన్ని కణాలకు తగినంత ఆక్సిజన్ సరఫరా అందదు.తలసేమియా ఎక్కువగా 2 సంవత్సరాల్లోపు గల వారిలో గమనించవచ్చు. మన శరీరంలో ఎర్ర రక్త కణాలు లేదా హిమోగ్లోబిన్ ఉండాల్సిన మోతాదులో లేనప్పుడు తలసేమియాతో పాటు రక్తహీనత సమస్య కూడా కలిగే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, సాయిశ్రీ, సిరి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపెర్వైసోర్స్ కృష్ణ, ఆచార్యులు, ఏ ఎన్ ఎం ఎస్ సరళ, నర్సబాయి, ఝాన్సీ,శ్రీదేవి, నాగమణి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిక

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :

తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నాడు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో తొర్రూరు మండలం




కిష్టపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతం తెలిపారు.. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.ఇది కేవలం పార్టీ మార్పు కాదు, ప్రజల కోసం పనిచేయాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. ప్రజా సమస్యలనుపట్టించుకోకుండా స్వార్థపూరితంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ నాయకత్వంపై కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. అందుకే ప్రజలకు దగ్గరగా ఉండే, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే కాంగ్రెస్ పార్టీలోకి వారు వచ్చారు, అని వ్యాఖ్యానించారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలనే దృక్పథంతో యువత, మహిళలు, రైతులు అందరూ కాంగ్రెస్ వైపు ఆకర్షితమవుతున్నారని వారు అన్నారు. పార్టీలోకి కొత్తగా చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, బాధ్యతలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మండల అధ్యక్షులు, యువజన నేతలు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీయే సరైన వేదిక అని పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

### ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు

సూర్యాపేట,మే8 ):

జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్థవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ– హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి

### ఆర్గానిక్. ఫామింగ్, వ్యవసాయ పనిముట్లపై రైతులు మొగ్గు చూపాలి

### జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిష) సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సూచన

సాక్ష్యం(మెదక్ ప్రతినిది మే 8):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించడం జరిగింది ఈ దిశ సమావేశానికి పార్లమెంటు సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యా, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు. ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి , ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తిచేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపీ దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లప్రోస్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు జిల్లాలో పత్తి కొనుగోలు, సన్నవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల ఎకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచార కల్పించాలని ఎంపీ ఆదేశించారు. మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లుల్లో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లులను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు మంజూరైన నిధులు ,లైబ్రరీ,




పిల్లలకు విజ్ఞాన విహారయాత్రలు వెచ్చించిన అంశాలను వాటిపై చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలుతీరును అడిగి తెలుసుకున్నారు నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు గుమ్మడిదలహ నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు సుకన్య సమృద్ధి యోజన పథకం 40 నందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని, ఐసిడిఎస్ టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఎంపీ గారికి వివరించగా అంగన్వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించగా ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన అనేదిభారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకంహాఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగ సూచనలు చేశారు.

విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు . ఇరిగేషన్ శాఖ ద్వారా ట్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా , భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు. 10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని,బాల్యవివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలంగాణ ఉద్యమకారుడు కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కు ఇంగ్లీష్ విభాగంలో డాక్టరేట్

సికింద్రాబాద్, సాక్ష్యం మే 8

ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగం లో



ఓయూ నుంచి కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కి డాక్టరేట్ వరించింది. ఎన్హాన్సింగ్ సాఫ్ట్ స్కిల్స్ త్రూ లిటరేచర్ అమాంగ్ స్టూడెంట్స్ ఆఫ్ ప్రొఫెషనల్ కోర్సెస్ ఇన్ తెలంగాణ: ఏ స్టడీ" (తెలంగాణలో ప్రొఫెషనల్ కోర్సుల్లో చదువుతున్న విద్యార్థుల్లో సాఫ్ట్ స్కిల్స్ సాహిత్యం ద్వారా ఎలా అభివృద్ధి చేయవచ్చో – ఒక అధ్యయనం") అనే అంశంపై డా. కొండా నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టరేట్ (Ph.D.) అవార్డు లభించింది. తన పరిశోధన గ్రంథంను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమర వీరులు, పోరాటయోధులు, గుర్తింపులేని వీరులందరికీ అంకితం చేశారు. ఇది ఉద్యమ పట్ల ఆయన గల గౌరవానికి నిలువెత్తు నిదర్శనం.

తన విజయానికి తోడ్పడిన తన పరిశోధన మార్గదర్శకుడు డా. కొండా నాగేశ్వరరావుకి, ప్రొఫెసర్ విజయ (విభాగాధిపతి), ప్రొఫెసర్ పరిమళ కులకర్ణి (BoS), ప్రొఫెసర్ సి. మురళికృష్ణ, ప్రొఫెసర్ వై. ఎల్. శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్లు క్రిస్టోఫర్, జె. మాధవి, మెలిసా హెలెన్ కి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

డా. బాలకృష్ణ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గూడూరు గ్రామ రైతు కుటుంబం చెందిన స్వరూప – నరసింహ దంపతుల కుమారుడు.

డా. బాలకృష్ణ ప్రత్యేకత ఏమిటంటే, ఆయన విద్యా ప్రస్థానం మరియు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం పట్ల ఉన్న మక్కువ. ప్రొఫెసర్ కోదండరామ్ నేతృత్వంలో ఆయన విద్యార్థి నాయకుడిగా ఓయూ జేఏసీ లో చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమ సమయంలోనే ఆయన ఎంఏ. ఇంగ్లీష్, (సైకాలజీ) (ఇవి రెండూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి), ఎంకం,ఓయూ, M.Ed (The English and Foreign Languages University, Hyderabad) చదివారు. ఇదంతా ఉద్యమ కేంద్రంగా ఉన్న ఒస్మానియా యూనివర్సిటీలో ఉండేందుకు కృషి చేసినాయి.విద్య మరియు ఉద్యమాలతో పాటు, డా. బాలకృష్ణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల్లో అనేక ప్రజాహిత వ్యాజ్యాలు (PILలు) దాఖలు చేసి, తెలంగాణ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు మరియు సామాన్య ప్రజల కోసం న్యాయం కోసం పోరాడుతున్నారు. ఉద్యోగ నియామకాలలో పారదర్శకత, విద్యా హక్కుల విషయంలో సమానత్వం, పాలసీ మార్పులు వంటి అంశాలపై తన PILల ద్వారా ప్రభుత్వాన్ని



స్పందింపజేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు , విద్యార్థి నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మరియు అధ్యాపకులు, టీచర్లు డా. కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కు హృదయపూర్వకంగా అభినందించారు.

## తక్సండే ప్రియాంక కు జియోఫిజిక్స్ లో ఓయూ డాక్టరేట్

### పేదరికాన్ని జయించి... డాక్టరేట్ సాధించి... అందరికీ ఆదర్శంగా నిలిచిన యువతి

సికింద్రాబాద్, సాక్ష్యం, మే 8

ఓ వైపు పేదరికం...మరోవైపు విద్యావిషయాల్లో ఎంతో వెనుకబడిన ప్రాంతం... అయినా



ఇవేమీ ఆమె సంకల్పాన్ని కుంగదీయలేదు. ఈ పోటీ ప్రపంచంలో మనకంటూ.. ఓ స్థానాన్ని సంపాదించుకోవడం, ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం నిజంగా కత్తిమీద సామే. కానీ ఆమె ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం ఈ అడ్డంకులను అవలీలగా దాటేశాయి. అలుపెరుగని కృషి, అనితర పట్టుదల ఉంటే కొండల్ని అయినా పిండి చేయగలం...అవకాశం రావాలే గానీ అతివలు ఏదైనా అందిపుచ్చుకోగలరని%ా% ప్రఖ్యాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి జియోఫిజిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా సాధించి మరోసారి రుజువు చేశారు తక్సాండే ప్రియాంక. "సుద్ద వాగు బేసిన్‌లో జలాశయం– సంభావ్య మండలాల మూల్యాంకనం – తెలంగాణలోని నిర్మల్ జిల్లా భైంసా ప్రాంతంలో భౌగోళిక, భౌగోళిక ఎలక్ట్రికల్, జియో కెమికల్ విధానాల ఆధారంగా సమగ్ర అధ్యయనం" అనే అంశం పై ప్రియాంక ప్రొఫెసర్ బి. వీరయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసుకుని, పరిశోధన పత్రాలను ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన తక్సాండే లక్ష్మణ్ రావు, గంగ కూతురైన ప్రియాంక డిగ్రీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో, ఫిజిక్స్‌లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పూర్తి చేశారు. తన పరిశోధన భూగర్భజల అన్వేషణకు, అలాగే నీటి సమస్య పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రియాంక తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన గైడ్ ప్రొఫెసర్ వీరయ్య సహకారం మరిచిపోలేనిదని, ఆయన సహాయ సహకారాల వల్లే తాను ఈ పీహెడీ



పట్టా సాధించగలిగానని, ఇంతటి సహకారాన్ని అందించిన ప్రొఫెసర్ బి. వీరయ్యకు ప్రియాంక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యంగా పిత, స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు తన ఈ డాక్టరేట్‌ను అంకితం ఇస్తున్నట్లు ప్రియాంక స్పష్టం చేశారు. ఈ పరిశోధనలో పూర్తిగా అండగా నిలిచిన తన తల్లిదండ్రులు లక్ష్మణ్‌రావు–గంగా, తన సోదరుడు క్రాంతికుమార్, సోదరి సంగీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటునందించి, వెన్నుదన్నుగా నిలిచిన తన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ, అదేవిధంగా తన ఈ ప్రయాణంలో ఎంతో అండగా నిలిచిన డాక్టర్ లింగస్వామికి ఈ సందర్భంగా ప్రియాంక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీ కోసం కష్టపడి పని చేస్తే పదవులు వాటంతటవే వస్తాయి

### ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు...డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

సాక్ష్యం న్యూస్ మే 08 దంతాలపల్లి ప్రతినిధి

దంతాలపల్లి మండల కేంద్రములో కుమ్మరి కుంట్ల గ్రామం బాలాజీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి,టిపిసిసి ఆదేశాలు మేరకు, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచనలతో...డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్



మాట్లాడుతూ...పార్టీ కోసం పని చేసిన వారికి సంస్థాగత పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని,అలాగే వారికి అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు.

తానూ కూడా పార్టీ కోసం పని చేశానని, నా పనిని చూసే అధిష్టానం నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు.అలాగే డోర్నకల్ నియోజకవర్గంలో ఏంతో మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రతిపక్షంలో ఉన్నపుడు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేశారని గుర్తు చేశారు.అవకాశం వచ్చినా రాకపోయినా పదవులు ఉన్నా లేకున్నా పార్టీ సిద్ధాంతం కోసం పని చేస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు.జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయిలలో పర్యటించి అందరి అభిప్రాయాలు తీసుకుని జిల్లాలోని ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల, కార్పొరేషన్ చైర్మన్ల, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల ఒపీనియన్ తీసుకుని ఆశావహుల జాబితాను తయారు చేసి, అధిష్టానానికి పంపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు రవళి రెడ్డి, దంతాలపల్లి మండల అధ్యక్షులు,తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసోజు రాజశేఖర్,సంపేట రాము గౌడ్, మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్ ల, దంతాలపల్లి మండలం యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు,గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 11నుంచి పాడేరు మోదకొండమ్మ జాతర

### సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందచేత వివరాలు వెల్లడించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి,మే8(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా పాడేరులోని మోద కొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహిస్తామని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అమరావతిలో వెల్లడించారు. మే 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు- ఈ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. మరోవైపు.. ఈ జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు గురువారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆహ్వాన పత్రిక అందిజేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గిరిజనుల కొంగు బంగారంగా పూజలందుకునే ఈ అమ్మ వారి జాతరను ఏపీ ప్రభుత్వ పండుగగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సారి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు- ఆమె వివరించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ ఇచ్చి మూడు రోజులపాటు- ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. గిరిజన సాంప్రదాయ వంటలు అన్నం, పప్పు, బూరెలు, అరిసెలు, అట్లు- నైవేద్యంగా సమర్పిస్తామని చెప్పారు. తెలంగాణాలో సమ్మక్క, సారలమ్మ తరహాలోని ఆంధ్రప్రదేశ్‌లోనూ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. దేవాలయం ఒకచోట, అమ్మవారి పాదాలు మరోక చోట ఉండడం ఈ గిరిజన జాతర ప్రత్యేకతలన్నారు. పాడేరు గ్రామ పొలిమేరల్లో అమ్మవారి పాదాలకు పూజ చేశాక జాతరకు రావడం అనవాయితీగా వస్తుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి వివరించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక అమ్మవారి జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ జాతరకు ఒడిశాతోపాటు- ఏపీ నలుమూలల నుంచి దాదాపు 5 లక్షల మంది గిరిజనులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు- చెప్పారు.

## కార్యకర్తలను ఇబ్బది పెట్టిన వారిని వదిలి పెట్టం

### రాసి పెట్టుకుఓండి...లెక్కలు తేలుస్తాం పోలీసులను మరోమారు మెచ్చరించిన జగన్

అమరావతి,మే8(సాక్ష్యం): ఎవ్వరినీ వదలం.. ఎక్కడున్నా.. కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి అని వైఎస్ జగన్ హెచ్చరించారు. లెక్కలు తేలుస్తామని అన్నారు.. వైసీపీ కేంద్ర కార్యాలయంలో



ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ- అయిన వైఎస్ జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మీ బాధలు చూస్తున్నాను.. హామీ ఇస్తున్నాను.. కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను.. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాను. వారికి పూర్తి న్యాయం చేస్తాను.. ఎవ్వరినీ వదలం.. ఎక్కడున్నా.. కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదామని హెచ్చరించారు. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్న దుర్మార్గం.. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుందన్నారు జగన్.. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు అని వార్నింగ్ ఇచ్చారు.. పశ్నించకూడదని నిరంకుశత్వం, డైవర్షన్.. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు.. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు.. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే, ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది.. ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు.. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటాడు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటాడు.. వారికి ప్రజల్లో వెళ్లే ధైర్యం లేదు.. ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేడు. టీ-డీపీ వారు ఎక్కడికి వెళ్ళినా.. ఏం జరుగుతుంది.. నా 15 వేలు ఏమయ్యాయని పిల్లలు, మా 26 వేలు ఏమయ్యాయని రైతులు, అవ్వలు వారి 48 వేలు, యువత తమ 36 వేలు ఏమయ్యాయని అడుగుతారు.. ఎన్నికల ముందు మాట ఇచ్చి, మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి. అన్ని వ్యవస్థలు నాశనం. నిర్వీర్యం చేశారని వైసీపీ అధినేత వైఎస్ జగన్..మండిపడ్డారు.

# పునర్విభజన చట్టంలో అమరావతి

- రాజధాని భూ కేటయింపులకు అనుమతి
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చ
- తీరప్రాంత ,రక్షణరంగ పరిశ్రమల రక్షణకు చర్యలు
- జగన్ హయాం నాటి మూడు తీర్మానాలు వెనక్కి
- అమరావతికి వచ్చిన మోడీకి కృతజ్ఞతలు
- ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు
- ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు



అమరావతి,మే8(సాక్ష్యం): పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ- విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు. మరోవైపు, ప్రధాని నరేంద్రమోడీ ఏపీ టూర్ లో ప్రధాన వేదిక పై సీటింగ్ ఏర్పాటు- పై మంత్రి వర్గంలో చర్చకు వచ్చిందట.. కేంద్ర మంత్రులను ఒక వైపు.. ఏపీ మంత్రులను మరోపక్క కూర్చునేల ప్రోటోకాల్ జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్న సీఎం చంద్రబాబు. తన పక్కన డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సీట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్నారు.. మరోసారి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు..ఇక, జలవనరుల శాఖలో కంపెనీల చట్టం కింద జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. చెరువుల్లో తవ్విన మట్టిని ఉచితంగా పొలాలకు తరలించేందుకు రైతులకు అనుమతి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. టీటీడీలో అర్బన్ డిజైన్ ప్లానింగ్ సెల్ ఏర్పాటు-కు కేబినెట్ ఆమోదం తెలిపింది.2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు- అవుతుందని కేబినెట్ పేర్కొంది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. 2014 పునర్విభజన చట్టంలో రాజధాని అమరాతి అని లేదని.. ఒకసారి పునర్విభజన చట్టంలో రాజధాని అమరావతి అని నిర్ణయిస్తే రాజధానికి చట్టబద్ధత కల్పించినట్లు- అవుతుందని పలువురు న్యాయనిపుణులతో పాటు- ఇటీ-వల సీఎం చంద్రబాబును కలిసిన రైతులు కూడా సూచించారు. ఈ క్రమంలో రాజధాని అమరావతిగా నిర్ణయించి కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. 2014 పునర్విభజన చట్టాన్ని కేంద్రంలో ఉన్న ఉభయసభలు ఆమోదించాయి. అందువల్ల వాటికి చట్టసవరణ చేయాలి అంటే రాజ్యసభ, లోకసభ చేయాల్సి ఉండటంతో ఏపీ రాజధాని అమరావతి అని పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానంలో కేంద్రాన్ని అభ్యర్థించారు.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన

### ఆవిష్కరణలు పెట్టుబడులతో భవిష్యత్‌కు బాటలు కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెల్లడి

తిరుపతి,మే8(సాక్ష్యం): ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు



రూపుదిద్దుకుంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు- దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ- యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు- చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ- ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని



చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ- పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు-కు అన్ని రకాలుగా తోడ్పాటు- అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేట-కి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

# మూడేళ్లు గట్టిగా పోరాడితే ప్రభుత్వం మనదే

- అప్పడే ఏడాది పూర్తి చేసుకున్న కూటమి
- కళ్లు మూసి తెరిచే లోగా మూడేళ్లు పూర్తవుతాయి
- ఏడాదిలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేసింది
- పార్టీ నేతల సమావేశంలో వైకాపా అధినేత జగన్

అమరావతి,మే8(సాక్ష్యం): మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి.. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోం.. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు..వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ-, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ-, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీ-సీలతో పాటు- ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. నాడు-నేడు లేదు. ఇంగ్లీస్ మీడియం లేదు... పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు.. గవర్నమెంట్
బడులు రివర్స్‌లోకి వెళ్లాయి.. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటు-ంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి అన్నారు వైఎస్ జగన్.. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు 700 కోట్లు-, అలా ఏటా 2800 కోట్లు-, వసతి దీవెన కింద మరో 1100 కోట్లు- ఇవ్వాలి.. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది 3900 కోట్లకు బదులు 700 కోట్లు- మాత్రమే ఇచ్చాడు.. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు. దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం.. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు 300 కోట్లు- కావాలి. రూపాయి ఇవ్వలేదు.. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది.. రైతులకు ఏ పంటకూ గిట్టు-బాటు- ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో 2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం.. ఇప్పుడు విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది.. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం కోసం యూనిట్ విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో 2.49కి ఒప్పందం చేసుకుంటే, ఈరోజు 4.60కి ఒప్పందం చేసుకున్నారు..



రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి రూపాయికి 3 వేల కోట్ల విలువైన భూమి. లులూ కంపెనీకి కూడా 1500 కోట్ల విలువైన భూమి ఇచ్చారని ఆరోపించారు.
ఇక, మద్యం. ఎక్కడ చూసినా అందుబాటు-లో ఉంది.. ఊరూరా బెల్టుషాప్‌లు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. డోర్ డెలివరీ చేస్తున్నారు అని దుయ్యబట్టారు జగన్.. ఉచిత ఇసుక పేరుకే. కానీ, ఎక్కువ ధరకు ఇస్తున్నారు. మనం వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టు-కుని 80 లక్షల టన్నులు స్టాక్ పెడితే, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే ఎక్కడికక్కడ అమ్మేసుకున్నారు.. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కంపెనీ నడపాలన్నా, ఎక్కడ ఏ మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే అని విమర్శించారు. బాండ్ల పేరుతో కొత్త అవినీతికి తెరలేపారిన ఆరోపించారు.. ఇంత పచ్చిగా అవినీతి చేస్తూ, దాన్ని గత మన ప్రభుత్వం మీదకు నెడుతూ, అదే పనిగా తప్పుడు ఆరోపణలు. విమర్శలు చేస్తున్నారు.. కొత్తగా బాండ్ల పేరుతో అవినీతి. ఏపీ ఎండీసీలో కొత్తగా బాండ్లు జారీ చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. అలా కోరుకున్న వారికి గనులన్నీ ఇచ్చుకునే తంతు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి వ్యవహారం ఇప్పటి వరకు చూడలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



# ఎండ నుంచి చర్మాన్ని కాపాడతాయి

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు.

వేసవి కాలంలో చాలామందికి ఎదురయ్యే సమస్యల్లో చర్మం కందిపోయి నల్లగా మారడం కూడా ఒకటి. మరి, అలా జరగకుండా ఉండడానికే బయటికి వెళ్లేముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటాం.. అంటారా..? అయితే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలతో పోరాడే శక్తి మనం ఆహారంగా తీసుకునే కొన్ని పదార్థాలలోనూ ఉంటుందంటున్నారు నిపుణులు. అందులో ఉండే కొన్ని రకాల పోషకాలు, సమ్మేళనాలే చర్మంపై ఎండ పడినప్పుడు కందిపోకుండా కాపాడతాయట. మరి ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా..?

ఈ పండ్లు..

ఎండ కారణంగా చర్మం కందిపోకుండా ఉండడానికి పండ్లు ఎంతగానో సహకరిస్తాయి. ముఖ్యంగా దానిమ్మ, స్ట్రాబెర్రీ, జామ.. వంటి పండ్లలో ఉండే పోషకాలు ఇందుకు బాగా దోహదం చేస్తాయి. దానిమ్మలో పుష్కలంగా లభించే ఎల్లాజిక్ ఆమ్లం సూర్యరశ్మి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు మేనుపై పడకుండా అడ్డుకుంటుంది. అలాగే చర్మంలో కొత్త కణాలను ఉత్పత్తి చేసి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇక స్ట్రాబెర్రీలో అధికంగా లభించే విటమిన్ సి కూడా ఈ సమస్య దరిచేరకుండా కాపాడుతుంది. అలాగే బ్లూబెర్రీ, రాస్బెర్రీ.. వంటివి కూడా ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంలో సమర్థంగా పనిచేస్తాయి. ప్రస్తుతం ఏ కాలంలోనైనా విరివిగా లభించే జామ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడంతో పాటు చర్మ క్యాన్సర్, ఇతర మేని సంబంధిత సమస్యలు రాకుండా సంరక్షిస్తాయి. వీటితో పాటు పుచ్చకాయ, కివీ, యాపిల్.. వంటి పండ్లూ చర్మానికి ఎండ నుంచి రక్షణ కల్పిస్తాయి.

గ్రీన్ టీ తాగుతున్నారా?

గ్రీన్ టీ.. అధిక బరువు సమస్యతో బాధపడేవారు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించేవారు ఈ టీ తాగుతుంటారు. ఇందులో ఉండే పోషకాలు ఆరోగ్యం, ఫిట్నెస్పరంగా దోహదం చేయడం మాత్రమే కాదు.. ఎండ నుంచి చర్మానికి తగిన రక్షణ సైతం కల్పిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉండే ట్యానికామ్లం, ఇతర సమ్మేళనాలు ఎండ కారణంగా చర్మం కందిపోకుండా కాపాడతాయి. కాబట్టి గ్రీన్ టీ తాగే వారిలో సన్బర్న్ సమస్య చాలా తక్కువగా ఉంటుందంటున్నారు శాస్త్రవేత్తలు.

టొమాటోతో టాటా..

మార్చితో మొదలయ్యే ఎండలు దాదాపు జూన్ వరకూ కొనసాగుతాయి. ఈ మూడునాలుగు నెలల పాటు చర్మాన్ని ఎండ నుంచి సంరక్షించుకోవాలంటే కొద్దిగా ఆలివ్ నూనెలో పావు కప్పు టొమాటో పేస్టు కలుపుకొని రోజూ తీసుకోవడం వల్ల ఎండ వల్ల చర్మం కందిపోకుండా జాగ్రత్తపడచ్చు. ఎందుకంటే టొమాటోలో ఎక్కువగా లభించే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మానికి అధిక సమయం రక్షణ కల్పిస్తుంది. అంతేకాదు.. ఈ రెండు పదార్థాలూ ఆరోగ్యానికీ ఎంతో మంచివి.

ఆలూతో..

బంగాళాదుంప.. దీంతో చేసిన వంటకాలంటే చాలామందికి ఇష్టం. అయితే ఇది సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడడంలో బాగా సహకరిస్తుంది. ఇది మేనిమెరుపుకీ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పిండి పదార్థాలు ఎండ వల్ల చర్మం కందిపోకుండా రక్షిస్తాయి. ఈ క్రమంలో బంగాళాదుంపను మెత్తగా చేసుకొని చర్మంపై ఎండ తగిలే ప్రదేశంలో రాస్తే సరి..!

## పోషకాల ఖర్జూరాలు.. అందుకే ఎంతో మేలు!

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు.

పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చు.

ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం.

ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్, క్యాలరీలు తక్కువగా.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి.. బరువు అదుపులో ఉంచుకోవచ్చు.

ఖర్జూరం పండ్లలో యాంటీఆక్సిడెంట్ల రూపంలో ఉండే విటమిన్ 'ఎ' కంటికి చాలా మంచిది. ఈ పండు వల్ల రేచీకటి, ఇతర కంటి సమస్యలు కూడా దూరమవుతాయి.

క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్.. వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి.. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

ఖర్జూరాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. బాగా సన్నగా ఉండి బరువు పెరగాలనుకునే వారికీ మంచి ఫలితాన్నిస్తాయి.

ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు.

మలబద్ధకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుంది.

ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి.

ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఖర్జూరాలు తమ వంతు పాత్ర పోషిస్తాయి.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రం సరిగ్గా రాకపోవడం.. మొదలైన సమస్యలతో బాధపడేవారు ఖర్జూరం తినడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# సన్‌ఫ్లవర్ గింజలతో.. కొత్త మెరుపు!

చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.



### చర్మం శుభ్రపడటానికి..

సన్ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి. దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్లో భద్రపరుచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని, మెడను రుద్దుకొంటూ ఉంటే.. చర్మం శుభ్రపడటంతో పాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

### పొడిబారిన చర్మానికి..

పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్న మురికిని తొలగిస్తుంది. చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

### మిశ్రమ చర్మతత్వం ఉంటే..

మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి.

దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్వాటర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు.. చర్మం సైతం అందంగా కనిపిస్తుంది.

# కిడ్డీపూల్.. ఇలా శుభ్రం చేయాలట!



స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు.స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్ని ఉపయోగిస్తుంటారు. పిల్లలు ఇందులో ఆడుకొని సేదదీరడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే ఈ నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయని చెబుతున్నారు.

పూల్ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లల విసర్జితాల వల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

బ్లీచ్తో..

కిడ్డీపూల్ని బ్లీచ్, బోరాక్స్తో శుభ్రం చేయచ్చు. బ్లీచ్ దుస్తులపై పడే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్రూమ్స్, కిచెన్ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే దీనికి క్లోరిన్ కూడా కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీ పూల్స్ అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్ని ఏర్పాటు చేయచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. ఈ క్రమంలో పూల్ సరఫరా చేసే కంపెనీ సూచనలు పాటిస్తే మంచిది.

పిల్లలు పూల్లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.

స్విమ్మింగ్కు ముందు పూల్ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.

ఒకవేళ నీరు మురికిగా ఉంటే.. ఆ నీటిని పారబోసి, పూల్ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.



# లక్షల జీతం వద్దనుకుని.. చీరల వ్యాపారం ప్రారంభించి..!



సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది.సాధారణంగా ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుకున్న వారు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం సాధించాలని, అత్యధిక వేతన ప్యాకేజీ అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటారు.. చాలామందిలాగే గురుగ్రామ్కు చెందిన రాధికా మున్షీ కూడా తాను పెట్టుకున్న ఈ లక్ష్యాన్ని చేరుకుంది. కొన్నాళ్లు ఎంతో ఉత్సాహంగా విధుల్లో కొనసాగింది. అయితే ఒకానొక సమయంలో తన ఉద్యోగంలో అసంతృప్తికి లోనైన ఆమె.. తన అంతిమ లక్ష్యం ఉద్యోగం కాదు, వ్యాపారమన్న విషయాన్ని గ్రహించింది. నెల తిరిగేసరికి లక్షలు కురిపించే ఉద్యోగాన్ని వదిలేస్తానంటే అందరూ వారించారు. అయినా వాళ్ల మాటలు పట్టించుకోకుండా వ్యాపారంలోకొచ్చి పలు సవాళ్లూ ఎదుర్కొందామె. అయినా స్వీయ నమ్మకమే తన వ్యాపారాన్ని నిలబెట్టిందంటోన్న రాధిక.. తన వ్యాపార ప్రయాణాన్ని ఓ షార్ట్ వీడియో రూపంలో ఇటీవలే ఇన్స్టాలో పంచుకుంది. ప్రస్తుతం అది వైరలవుతోంది.

### ఐఐటీల్లో చదవాలని..!

గురుగ్రామ్కు చెందిన రాధికది మధ్యతరగతి కుటుంబం. చిన్నతనం నుంచి చదువు, ఇతర వ్యాపకాల్లో చురుగ్గా ఉండే ఆమె.. స్కూలింగ్లోనే ఐఐటీ, ఐఐఎం.. వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్లో చక్కటి ప్రతిభ కనబరిచిన ఆమె.. ఐఐటీరూర్కీలో 'బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్' పూర్తిచేసింది. ఇందులో టాప్2 ర్యాంకు సాధించిన రాధిక.. ఆపై 'ఐఐఎంఅహ్మదాబాద్'లో ఎంబీఏ చదివింది. తాను కోరుకున్నట్లుగానే మాస్టర్స్ చదివే క్రమంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్లోనే ప్రముఖ సంస్థలో ఉద్యోగం సంపాదించిందామె. మంచి ఉద్యోగం, లక్షల్లో జీతం.. ఇలా చిన్న వయసులోనే తన లక్ష్యాన్ని చేరుకోవడంతో ఆమె సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. ఇదే ఉత్సాహంతో ఉద్యోగంలో చేరింది రాధిక.

### 'వ్యాపారమా? వద్ద'న్నారు!

'తానొకటి తలిస్తే.. దైవం మరొకటి తలచినట్లు..' నచ్చిన ఉద్యోగంలోనే చేరినా, లక్షల కొద్దీ జీతం అందుకుంటున్నా.. రోజులు గడిచే కొద్దీ ఉద్యోగంపై ఆసక్తిని క్రమంగా కోల్పోయింది రాధిక. దాంతో తన అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించిందామె. అయితే నిత్యం సవాళ్లను ఎదుర్కోవడానికి ఇష్టపడే ఆమె.. సవాళ్లతో కూడిన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనుకుంది.'నచ్చిన ఉద్యోగంలో చేరాక కొన్నాళ్లు ఉత్సాహంగానే అనిపించింది. కానీ తర్వాత్తర్వాత నా అంతిమ లక్ష్యం ఇది కాదని గ్రహించా. ఏదో తెలియని అసంతృప్తి వెంటాడేది. అయితే నేనో పెద్ద శారీ లవర్ని. ఈ ఇష్టాన్నే వ్యాపారంగా ఎందుకు మలచుకోకూడదు? అని ఆలోచించా. ఈ క్రమంలోనే ఉద్యోగం వదిలేసి చీరల వ్యాపారం చేస్తానంటే అటు మా ఇంట్లో వాళ్లు, ఇటు స్నేహితులు ఎవరూ ఒప్పుకోలేదు. బంగారం లాంటి ఉద్యోగం వదిలేసి చీరలు అమ్ముతావా? అందులో నష్టం వస్తే ఏం చేస్తావ్? అంటూ నిరాశపరచాలని చూశారు. అయినా ధైర్యం చేశా.. అలా 2023లో అనోరాపేరుతో ఓ శారీ బ్రాండ్ని ప్రారంభించా..' అంటూ తన వ్యాపార ప్రయాణం ప్రారంభమైన తీరు గురించి చెబుతోంది రాధిక.

### లైట్వెయిట్ శారీస్.. మా ప్రత్యేకత!

సాధారణంగా వ్యాపారమంటేనే సవాళ్లతో కూడుకున్నది. పైగా నష్టాలొచ్చినా నిలదొక్కుకునే ధైర్యం ఉండాలి. ఈ ధైర్యంతోనే తన శారీ లేబుల్ని ప్రారంభించిన రాధిక మొదట్లో పలు ఒడిదొడుకుల్నీ ఎదుర్కొంది. అయినా అక్కడే ఆగిపోకుండా.. పట్టుదలతో ముందుకు సాగిందామె.'ఎందుకో తెలియదు కానీ.. మహిళలు వ్యాపార రంగంలో రాణించలేరన్న అభిప్రాయమే ఈ సమాజంలో ఎక్కువగా ఉంది. ఇలా ఎదుటివారి మాటలు విన్నప్పుడు మొదట్లో నా శక్తిసామర్థ్యాలపై నాకే సందేహం కలిగింది. అసలు నేను సరైన దారిలోనే వెళ్తున్నానా? నా చీరలు ఈతరం అమ్మాయిలకు/మహిళలకు నచ్చుతాయా? అనిపించేది. అయితే వాళ్ల అభిరుచులేంటో తెలుసుకొని చీరలు రూపొందించడం ప్రారంభించాక.. ఈ అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. క్రమంగా నా బ్రాండ్కు ఆదరణ పెరిగింది. ఈ తరం మహిళలు ఆయా ప్రత్యేక సందర్భాల్లో ధరించేలా విభిన్న చీరలు రూపొందిస్తున్నా. పండగలు, పెళ్లిళ్లు, పెళ్లి వేడుకలు, ఆఫీస్ పార్టీలు, నైట్పార్టీస్.. ఇలా విభిన్న అకేషన్స్ కోసం సంప్రదాయ, మోడ్రన్ శారీస్ డిజైన్ చేస్తున్నాం. అలాగే టై అండ్ డై, హ్యాండ్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ, ప్రింటెడ్ తరహా చీరలు కూడా మా వద్ద లభిస్తున్నాయి. చీరకట్టుతోనూ ఈ తరం మహిళలకు సౌకర్యాన్ని అందించడమే మా లేబుల్ ప్రత్యేకత! అందుకే మా దగ్గర రూపొందించే లైట్ వెయిట్ శారీస్ని ఎక్కువమంది మహిళలు ఇష్టపడుతున్నారు..' అంటూ తన వ్యాపారం గురించి చెబుతోంది రాధిక. ఎన్ని సవాళ్లు ఎదురైనా నచ్చిన పని చేయడంలో సొంతమయ్యే సంతృప్తి అత్యధిక జీతం అందుకునేటప్పుడూ కలగదని చెబుతోన్న ఈ యంగ్ ఆంత్రప్రెన్యూర్.. తమ అభిరుచులకు తగినట్లుగా కెరీర్ని ఎంచుకున్నప్పుడే రాణించగలం అని చెబుతోంది.

# మాతృత్వాన్ని ఆస్వాదించాలంటే..

'జెన్‌జెడ్' అంటేనే.. హడావుడి జీవితం! అస్తవ్యస్తమైన జీవన విధానం! ఉద్యోగాల్లో నైట్ షిప్టు.. అర్ధరాత్రి పార్టీలు.. నిద్రలేని రాత్రులు.. అన్నీ కలిసి ఈ తరానికి శాపంగా మారుతున్నాయి. వారిని సంతానానికి దూరం చేస్తున్నాయి. ఈ క్రమంలో.. నేటి యువతరం జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.



### ఆలస్యం.. విషం!

సంతానోత్పత్తిలో వయసుదే కీలక పాత్ర! కానీ, ఉన్నత చదువులు, ఉద్యోగ లక్ష్యాలు.. ఇలా అనేక కారణాలతో 'జెన్‌జెడ్'లో చాలామంది పెళ్లిని, ఆ తర్వాత పిల్లల్నీ వాయిదా వేస్తున్నారు. అయితే, ఒక నిర్దిష్ట వయసు తర్వాత సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. మహిళల్లో 35 ఏళ్లు దాటితే.. ఆకస్మిక గర్భస్రావాలు, ఇతర సమస్యలు, పిల్లల్లో జన్యుపరమైన రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇలాంటివారు ముందుగానే ఆధునిక పద్ధతుల్లో అండాలను సంరక్షించుకోవాల్సిందే!

### అధిక బరువుతో అనర్థం!

నేటి తీరికలేని జీవనశైలితో చాలామంది ఊబకాయం బారినపడుతున్నారు. మరికొందరు సైజ్ జీరో అంటూ.. కడుపు కట్టుకొని సన్నబడిపోతున్నారు. ఈ రెండూ సంతాన సాఫల్యతపై దుష్ప్రభావం చూపేవే! తక్కువ బరువు.. అండాశయాల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండానే ప్రసవమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇక ఎక్కువ బరువుంటే.. రుతుచక్రం దెబ్బతింటుంది. గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుంది. సంతాన సాఫల్యత కోసం బరువును అదుపులో ఉంచుకోవాల్సిందే!

### ఆహారం.. హాహాకారం!

ఇంటివంట అంతగా రుచించని తరం. 'టిఫిన్ బాక్స్' అంటేనే.. అదేదో వింత వస్తువు అన్నట్టు చూసే జనం. బయటికెళ్లారంటే.. బయటి ఫుడ్ తినాల్సిందే అనేరకం! కానీ, జంక్‌ఫుడ్లో ఉండే చెడు కొవ్వులు.. మహిళల రుతుచక్రానికి అంతరాయం కలిగిస్తాయి. పునరుత్పత్తి హార్మోన్లపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. అయితే, సంతానోత్పత్తి మెరుగుపడాలంటే.. ఆహారంలో తృణధాన్యాలు, చేపలు, కూరగాయలను భాగం చేసుకోవాల్సిందే!

### నిద్రాభంగం!

ఉద్యోగులకు నైట్ షిఫ్టు, యువతకు లేట్‌నైట్ పార్టీలు.. కారణాలు ఏవైతేనేం, ఈతరం కుర్రకారుకి రాత్రినిద్ర కరువైపోతున్నది. నిద్రలేమి.. సంతానోత్పత్తిపై దుష్ప్రభావం చూపుతుంది. హార్మోన్ల అసమతుల్యతకు దారితీసి.. వంధ్యత్వానికి కారణం అవుతున్నది. మెరుగైన సంతానం కావాలంటే.. ప్రతిరోజూ 7 నుంచి 8 గంటల నిద్రపోవాల్సిందే!

### ఇతర అలవాట్లూ..

పొగతాగడం వల్ల ఆడవాళ్లలో సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. ఎక్కువగా కాఫీలు తాగినా.. పునరుత్పత్తి వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రోజుకు 100 ఎంజీ కంటే ఎక్కువగా కెఫీన్ తీసుకునేవారికి గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుందని పలు అధ్యయనాల్లో తేలింది.


ఇక ధూమపానం చేసే మహిళల్లో అండాశయ నిల్వలు తగ్గుతాయి. మానసిక, శారీరక ఒత్తిడితోపాటు వాతావరణ కాలుష్యం, సెల్‌ఫోన్ల అతివాడకం కూడా.. సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుందని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పండంటి బిడ్డను పొందాలంటే.. ఈ అలవాట్లను దూరం పెట్టాల్సిందే!

# నీళ్లు మాత్రమే సరిపోవు

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సూర్యతాపానికి శరీరంలో ఉన్న నీళ్లు అమాంతం హరించుకుపోతాయి. తగినన్ని నీళ్లు తాగకపోతే డీహైడ్రేషన్ కారణంగా ఆరోగ్యంపై దుష్ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది. చాలామందికి నీళ్లు తగినన్ని తాగాలనే విషయం తెలుసు. దీంతో దాహంగా అనిపించిన వెంటనే నీళ్లు తాగేస్తుంటారు. కానీ, పోషకాహార నిపుణుల అభిప్రాయంలో బాగా దాహంగా ఉన్నప్పుడు నీళ్లు తాగడం ఒక్కటి మాత్రమే సరిపోదట. ఇక శరీరంలో నీటి శాతం బాగా పడిపోయినప్పుడు దాహంగా అనిపిస్తుంది. డీహైడ్రేషన్ అంటే ఇదే! దీని కారణంగా తలనొప్పి, కండరాలు పట్టేయడం (మజిల్ క్రాంప్స్), మగత, బ్రెయిన్ ఫాగ్ (తల తిప్పడం), పని చేసే శక్తి తగ్గడం లాంటివి తలెత్తుతాయి. కాబట్టి శరీరం తగినంత హైడ్రేటెడ్గా ఉండాలంటే కొన్ని చిట్కాలను పాటించాలి.

పొద్దున నిద్ర లేవగానే నీళ్లు తాగాలి. రాత్రంతా నిద్రిస్తాం కాబట్టి, ఇలా చేయడం వల్ల శరీరం మళ్లీ రీహైడ్రేట్ అయిపోతుంది. తాజాగా అనిపిస్తుంది.రోజుకు దాదాపు 12 నుంచి 15 గ్లాసుల నీళ్లు తాగే ప్రయత్నం చేయాలి. దీనికోసం హెచ్చరించడానికి అలారం లాంటిది ఏర్పాటు చేసుకుంటే మంచిది.నీళ్లకు అదనంగా కీరదోస, సెలెరీ (కొత్తిమీరను పోలిన ఆకు), పుచ్చపండు లాంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి.మూత్రం రంగును గమనిస్తూ ఉండాలి. శరీరంలో హైడ్రేషన్ స్థాయిలకు సంబంధించి ఇది ఓ సంకేతంలా పని చేస్తుంది.మూత్రం లేత పసుపు రంగులో కానీ, స్వచ్ఛంగా కానీ ఉంటే శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉన్నట్టు. గాఢమైన పసుపు, నారింజ రంగులో ఉంటే డీహైడ్రేషన్గా పరిగణించాలి.ఇక శరీరంలో తగినంత హైడ్రేషన్ కోసం తాగే నీళ్లలో కరిగిపోయే ఎలక్ట్రోలైట్ ఎఫర్వెసెంట్ గోలీలు వేసుకోవచ్చు. అయితే, వీటిని వాడటానికి ముందు డాక్టర్ సలహా తప్పనిసరి.

ఇవీ& ప్రయోజనాలుశరీరాన్ని హైడ్రేటెడ్గా ఉంచుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.తగినంత హైడ్రేషన్ ఉంటే చక్కెర మీదకు నాలుక గుంజదు. దీంతో బరువు పెరిగే ప్రమాదం తగ్గుతుంది.జ్ఞాపకశక్తి సామర్థ్యం పెరుగుతుంది.ఆందోళన అదుపులో ఉంటుంది.మూత్ర సంబంధ ఇన్ఫెక్షన్లు, కిడ్నీల్లో రాళ్ల సమస్యను నివారిస్తుంది.మలబద్ధకాన్ని నివారించడంలో ఉపకరిస్తుంది.అందువల్ల ఒక్క దాహం తీర్చుకోవడం గురించి మాత్రమే ఆలోచించకుండా మీ శరీర, మానసిక ఆరోగ్యానికి తగినన్ని పోషకాలు అందించడం పైనా మనసు పెట్టాలి.



# పొట్ట చెత్తబుట్ట కాదు.. నిర్లక్ష్యం చేస్తే వ్యాధులు దాడిచేస్తాయ్!

మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి.

డా. పార్థసారథి చిరువోలు



దీపూ, ఎలా ఉన్నావు?

బానే ఉన్నాను డాక్టర్.

నేను చెప్పినట్టు చేశావా? ఉదయం నాలుగు చపాతీలు, సాయంత్రం నాలుగు చపాతీలు తీసుకోమన్నాను. తీసుకున్నావా? అలాగే తాజా పండ్ల రసం ఒక గ్లాసు తీసుకోమన్నాను. దాంతోపాటు రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీళ్లు మరిచిపోకుండా తాగమన్నాను. నేను చెప్పిన ఆరోగ్యసూత్రాలను పాటించావా?

ఆ.. పాటించాను డాక్టర్...

వారం దాటిందనుకుంటాను. నువ్వు ఏమైనా బరువు తగ్గావా?

లేదు డాక్టర్..

అదేంటి?

లేదు డాక్టర్. మరి కాస్త పెరిగాను. ఇప్పుడు నేను.. తను పెరిగిన బరువు గురించి చెప్పింది దీపు.

అదెలా? చాలామందికి ఇదే సిఫారసు చేశాను. మంచి రిజల్ట్తో తిరిగి వచ్చారు. ఇంతకూ నేను చెప్పిన ప్రణాళికను అమలుచేశావా?

ఆ డాక్టర్& ఉదయం నాలుగు చపాతీలు, రాత్రి నాలుగు చపాతీలు తీసుకోమన్నారు. దానితో లంచ్కి ముందు ఒకసారి, డిన్నర్ తర్వాత ఇంకోసారి తీసుకున్నాను. స్విగ్గీలో ఆర్డర్ పెట్టాను. టైమ్కి వచ్చేసేవి.

ఈ మాటలకు స్పృహ తప్పి పడిపోవటం డాక్టర్ వంతయ్యింది.

ఇది సరదాకు అల్లిన కథయినా చాలామంది వ్యక్తులు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. తగిన ఆహార నియమాలను పాటించటం లేదు. శరీరాన్ని క్రమబద్ధంగా ఉంచుకోవటం లేదు. డైటింగ్లు, ఉపవాసాలు అంటున్నారు. అవైనా సరిగ్గా చేస్తున్నారా అంటే సంతృప్తికరమైన సమాధానం కనిపించదు.

ప్రజలు తమ వ్యక్తిగత అభిరుచుల మేరకు వివిధ ఆహారాలను ఇష్టపడతారు. కొంతమంది రోజువారీ ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటే, మరికొంతమంది ఆహారం తక్కువ తీసుకుని చిరుతిళ్లు ఎక్కువ తింటారు. బరువు పెరిగిపోతామన్న భయంతో ముద్ద ముద్ద లెక్కపెట్టుకుని తినే వాళ్లూ ఉంటారు. కొంతమంది గిర్నీలో మాదిరిగా నోట్లో ఏదో ఒకటి వేసుకుని ఎప్పుడూ నములుతూ కనిపిస్తారు. తినే పదార్థం ఏమిటనే అంశంపైన వాళ్లకు పెద్దగా పట్టింపు ఉండదు.

కానీ, ఎవరైనా తాము తినే పదార్థాన్ని ఎంచుకోవటంలోనూ, దాన్ని సరిగ్గా తినటంలోనూ ఓ పద్ధతిని, మర్యాదని పాటిస్తే ఆరోగ్యానికి పూచీ లభిస్తుంది.

ఎంత తింటున్నామనే కంటే ఏం తింటున్నామనేది ముఖ్యం. ఇది నిపుణులు మనకు చేస్తున్న సూచన కాదు. హెచ్చరిక! కొంతమంది జీవించటానికి తింటే, తినటం కోసమే జీవించే వాళ్లు ఉన్నారు. కొంతమంది ఏది తిన్నా బాగా ఇష్టంగా తింటారు. దాంతో అది వారికి బాగా వంటపడుతుంది. రకరకాల హోటళ్లు, రెస్టారెంట్లతో మార్కెట్లో కొత్త కొత్త రుచులు ప్రవేశిస్తున్నాయి. ఇందులో ఆరోగ్యానికి మేలుచేసే వాటికంటే రకరకాల మసాలాలతో కూడి ఆరోగ్యానికి చేటు చేసేవే ఎక్కువ. ఈ మధ్య కాలంలో యూట్యూబర్లు రకరకాల ఆహార పదార్థాలపై విశ్లేషణలు చేస్తూ ప్రజల జిహ్వాకు సవాలు విసురుతున్నారు.

### చిన్న చిన్న భోజనాలు

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

### సంప్రదాయ విధానాలు

గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.

### ఏడు తెల్లటి పదార్థాలకు దూరం

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగుల మయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం, ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలెబ్రిటీలు ఎక్కువ కార్బోహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి, ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

### మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధికస్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

### రోజుల్లో కిలోలు కరుగుతాయా?

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి. కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్లు ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దానివల్ల అది అరగటానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతువులకు నెమరువేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రియగా మారుతుంది. మీరు నోట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుటకలో మింగేయాలి.

### ఊబకాయం తగ్గించుకోవచ్చా?

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మన స్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించటానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

### ఎలాంటివి తినాలి?

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడుచులు అంటే ఏమిటి? తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు), చేదు (తిక్తం), వగరు (కషాయం). తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషకవిలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని, జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణ ఇవ్వాలని చెబుతూ వస్తున్నారు. అందుకు వారంలో కనీసం ఒక రోజైనా మీ భోజనంలో ఈ ఆరు రుచులు ఉండేలా చూసుకోవాలి.

ఈ ఆరు రుచులు అదనంగా ఉండే వాత, కఫ, పిత్తాలను తొలగించటానికి పరిష్కారం చూపుతాయి. ప్రతి మనిషి శరీరం వాత, కఫ, పిత్తాల సమాహారం. కాబట్టి, మీ శరీర తత్వానికి అనుగుణంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి.

### 32 సార్లు నమిలితే&

దవడలు రెండు వైపులా ఆహారాన్ని నములుతున్నప్పుడు, ఎడమ భాగం మెదడులో కుడివైపుని, కుడి భాగం మెదడులో ఎడమవైపుని చైతన్యపరుస్తాయి. అంటే.. మెదడు రెండు వైపులా చైతన్యానికి గురవుతుంది. మరే సందర్భంలోనూ ఇది సాధ్యం కాదు. 32 సార్లు నమలకుండా ఏ ఒక్క చిన్న భాగం లోపలకు వెళ్లకూడదన్న విధానం వల్ల మొత్తం ఆహారం అంతా గుజ్జు మాదిరిగా తయారవుతుంది. దానికి లాలాజలం కూడా జత కూడుతుంది. లాలాజలంలో జీర్ణశక్తిని పెంచే 'టయలిన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇలా చేయడం వల్ల మనకు తెలియకుండానే తిన్న ఆహారం 30 శాతానికి వచ్చేస్తుంది. దాంతోపాటు 200 మిల్లీ లీటర్ల లాలాజలంతో కూడి ఆహారం పొట్టలోకి వెళుతుంది. జీర్ణప్రక్రియ తేలికగా, తక్కువ శక్తితో పూర్తవుతుంది. దీనివల్ల మలబద్ధకం అన్న సమస్య ఉత్పన్నం కాదు.

### మొబైళ్లు, టీవీలకు దూరంగా&

భోజనం చేసే సమయంలో దిక్కులు చూడటం, ఇతరులతో మాట్లాడటం, చదవటం, వినటం లాంటివి చేయకూడదు. వీడియోలు, ఆడియోల ద్వారా వినోదం పొందాలని చూడొద్దు. భోజనం చేయటానికి ముందు మనసును పూర్తిగా దానిపైనే లగ్నం చేయాలి. లక్షలాది మంది తినటానికి తిండి లేక పస్తులు ఉంటున్న పరిస్థితిలో మనకు ఆహారం వండి, వడ్డించిన వ్యక్తులకు కృతజ్ఞత చూపాలి. భారతీయ సంస్కృతి కూడా 'అన్నదాతా సుఖీభవ' అని దీవిస్తుంది. అలాగే తినేటప్పుడు మంచి నీళ్లు తాగే అలవాటును పూర్తిగా పక్కన పెట్టాలి. భోజనం అయ్యాక ఓ అరగంట తర్వాత నీరు సేవించండి. అప్పుడే మన శరీరం ఆహారాన్ని వేగంగా శోషించుకుంటుంది.

### ఉపవాసం ప్రయోజనం

జంక్ ఫుడ్ విపరీతంగా తినడం, వేళాపాళా లేని ఆహారపు అలవాట్లు అనారోగ్య కారకాలు. వారానికి ఓసారి ఉపవాసం ఉండటం మంచిదే. అప్పుడప్పుడు కడుపును ఖాళీ చేయటానికి మన పెద్దవాళ్లు ఉపవాసాన్ని సిఫారసు చేసేవారు. పాత రోజుల్లో చంటి పిల్లలతో ఆముదం తాగించటం ఇందులో భాగమే. ఉపవాసం పేరుతో భోజనం చేయకుండా ఇష్టమైన ఫలహారాలను దండిగా లాగించటం మంచి పద్ధతి కాదు. ఉపవాసం.. అంటే దైవానికి సమీపంగా ఉండటం. తక్కువ తిని మనసును భగవంతునిపైన లగ్నం చేయటానికి ఇదో మార్గం.

### పండ్లరసాల చికిత్స

జ్యూస్ థెరపీగా పిలిచే ఈ విధానంలో వారానికి ఓసారి ఆయా వ్యక్తులకు అనుకూలంగా ఉండే విధంగా, ఆహారం స్వీకరించకుండా పొట్టకు పూర్తి విశ్రాంతి ఇవ్వాలి. అది దాని శక్తిని కోల్పోకుండా పండ్లరసాలను అందించాలి. 24 గంటల జ్యూస్ థెరపీలో, నిద్రపోయే సమయాన్ని పక్కన పెట్టి.. ప్రతి రెండు గంటలకోసారి వివిధ రకాల పండ్లరసాలను స్వీకరించాలి. ఎవరికి వారు స్వయంగా దీనిపైన నిర్ణయాలు తీసుకోవటం కాకుండా, వారివారి ఆరోగ్య పరిస్థితి ప్రకారం తగిన వైద్య సలహాలను పొందిన తర్వాతే జ్యూస్ థెరపీ ఆచరించటానికి సిద్ధం కావాలి.

### పోషకాల సలాడ్

సంపూర్ణ పోషకాలతో ఉండే సలాడ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహార నిపుణుల మాట. ఇందుకు సంబంధించిన వివరాలు మీకు ఆన్లైన్లో ఎక్కడైనా లభిస్తాయి. సలాడ్ తయారీకి అవసరమైన పదార్థాలు& మిరియాలు, పల్లీలు, తురిమిన క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, కరివేపాకు, దానిమ్మ, నిమ్మ, తేనె, ఎండుద్రాక్ష, శొంఠి, పచ్చిమిర్చి, పిస్తాపప్పు, ఖర్జూరం, తురిమిన కొబ్బరి, వాల్నట్, బాదం మొదలైనవి. మరో రకం సలాడ్కి అవసరమైన పదార్థాలు& తాజా కీరదోసకాయ, పెద్ద ఉల్లిపాయ, పల్లీలు, మొలకెత్తిన పెసలు, శొంఠి, కాప్సికం (ఎరుపు/ఆకుపచ్చ), ఆలివ్ ఆయిల్.

తినే ఆహారాన్ని ఔషధంలా భావించాలి. సరైన పోషక విలువలతో కూడిన పదార్థాలను స్వీకరించాలి. అప్పుడే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుస్థితి నుంచి బయట పడతాం. ఆ సత్యాన్ని గ్రహించి ఆహారంలో తగిన మార్పులు చేర్పులు చేసుకోవాలి.

### పెద్దలు చెప్పిన ఆహార సూత్రాలు

1 సరైన సమయంలో తినాలి. ఎక్కువగా పండ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి. చిరుతిండ్లు వద్దు.

2 ఆకలి వేసినప్పుడే భోజనం చేయాలి. అలాగని తప్పనిసరి తంతుగా ఏదో మొక్కుబడిగా మెక్కకూడదు.

3 ఆహారాన్ని దుర్వినియోగం చేయొద్దు. అవసరమైన మేరకే తినాలి. అదనపు ఆహారాన్ని పొట్టలోకి నెట్టకండి.

4 వారంలో ఒక్క రోజైనా తప్పనిసరిగా ఉపవాసం ఉండాలనే నియమాన్ని ఆచరించాలి.

5 డైటింగ్ను పాటించాలని అనుకుంటే పౌష్టికాహార నిపుణుడిని, వైద్యుడిని సంప్రదించాలి.

6 ప్రతిరోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలకృత్యాలు తీర్చుకుని అర లీటరు నీళ్లు, లేదా నిమ్మరసం కలిపిన నీటిని తాగాలి.

7 భోజనం సమయంలో మీ ఆలోచనలన్నీ తినటంపైనే కేంద్రీకరించాలి.

8 రోజూ భోజనం పూర్తయ్యాక కనీసం ఒక పండైనా తినటానికి ప్రయత్నించాలి.

9 పడుకోవటానికి కనీసం రెండు గంటల ముందే భోజనం ముగించాలి.

10 తినే సమయంలో మీ ఒత్తిళ్లను, విచారాలను దూరంగా పెట్టాలి. అవి తిండిపైన ప్రభావం చూపకూడదు.

11 రాత్రి సమయంలో మాంసాహారానికి దూరంగా ఉండాలి.

### మొలకలు చేసే మేలు ఎంత?

శక్తి తగ్గుదల 5 %

కార్బోహైడ్రేట్ల తగ్గుదల 5 %

ప్రొటీన్ల పెరుగుదల 30 %

క్యాల్షియం పెరుగుదల 35%

పొటాషియం పెరుగుదల 80 %

సోడియం పెరుగుదల 700%

ఐరన్ పెరుగుదల 40%

ఫాస్ఫరస్ పెరుగుదల 55 %

విటమిన్ఏ పెరుగుదల 300 %

థయమిన్ (విటమిన్బి1) పెరుగుదల 200 %

రిబోఫ్లేవిన్ (విటమిన్ బి2) పెరుగుదల 500 %

నియాసిన్ (విటమిన్ బి3) పెరుగుదల 250 %

ఎస్కార్బిక్ యాసిడ్ (విటమిన్ సి) పెరుగుదల చాలా ఎక్కువ

### ఊబకాయం శాకాహారం

ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులైన పైథాగరస్, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, లియానార్డో డా విన్సీ, ఐజాక్ న్యూటన్, వోల్టేర్, హెన్రీ డేవిడ్ థోరో, జార్జి బెర్నార్డ్ షా, బెంజమిన్ ఫ్రాంక్లిన్, థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఆల్బర్ట్ స్వట్జర్, మహాత్మా గాంధీ వీళ్లందరిలో ఉమ్మడిగా కనిపించే లక్షణం ఒకటి ఉంది. వాళ్లంతా శాకాహారులు. వాళ్లందరినీ ప్రపంచం ఆదర్శవ్యక్తులుగా కొలుస్తుంది. ఊబకాయం తగ్గాలనుకునే వారు శాకాహారం తినడం వల్ల కొంతమేరకు ప్రయోజనం పొందుతారు.

## ఐవిఓ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల సంబరాలు



కోదాడ మే 8 (సాక్ష్యం) పాకిస్తాన్ లో ఉగ్రవాదులను తుది ముట్టించేందుకు భారత దేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. గురువారం కోదాడ పట్టణంలోని ఐ వి ఓ రోడ్డులో గల 100 అడుగుల జాతీయ జెండా వద్ద దేశ మాజీ సైనికులు, ఐ వి ఓ సభ్యులు భారత్ మాతాకీ జై, జై భారత్, జై హింద్, జై జవాన్, జై కిసాన్ అంటు జాతీయ జెండాలు చేతపట్టి నినాదాలు చేశారు. ఐవివో సూర్యపేట జిల్లా అధ్యక్షులు నేషనల్ పిల్లర్ వెటరన్ డాక్టర్ గుండా మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆడపడుచుల సింధూరన్ని తుడిచిన ముష్కరులకు భారత జవాన్లు తగిన బుద్ధి చెప్పారని ఉగ్రవాదుల స్థావరాలపై నిప్పుల వర్షం కురిపించి 80 మందికి పైగా ఉగ్రవాదులను తుదిముట్టించిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటరన్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ కె.వెంకన్న ,పాట్రన్ జగిని ప్రసాద్, డిస్ట్రిక్ట్ అడ్వైజర్ సామినేని రమేష్ ,జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ అడమ్ సేకు శ్రీనివాస రావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీ జి.నవీన్ బెలిదె భరత్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ (వెస్ట్), షేక్ రహీమ్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , ఐ వి వో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

### ఉత్తమ సింగర్‌గా అవార్డు
## అందుకున్న కోదాడ వాసి గుండెపంగు రమేష్



కోదాడ మే 8 (సాక్ష్యం) హైదరాబాద్ హరిహర కళాభవన్ లో నిర్వహించిన జోష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్- 2025 ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన కళాకారులను,సంఘ సేవకులను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను ప్రధానం చేశారు.ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, గాయకులు, గుండెపంగు రమేష్ కు ఉత్తమ గాయకుడిగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గుండెపంగు రమేష్ మాట్లాడుతూ రక్తదాన, నేత్రదాన, ఎయిడ్స్ పై అవగాహన లాంటి పలు సామాజిక అంశాలపై పాడిన పాటలకు గాను, నన్ను ఎంపిక చేసిన జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


### తమ్మడపల్లి, రఘునాథ్‌పల్లి దుర్గా మాత ఉత్సవాలలో
## ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే





జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగామ జిల్లా రఘునాథ పెల్లి మండలం లో దుర్గామాత ముఖ్యఅతిథిగా పాల్గొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గారు అమ్మవారిని దర్శించుకుని ప్రజలపై ఎల్లప్పుడూ దుర్గా మాత దీవెనలు ఉండాలని, ప్రజలందరూ ఎల్లపుడూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతో ప్రజలందరూ అనందంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లి వారికి పుస్తె మట్టెల కింద 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం: జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి ఆదేశానుసారం జనగామ జిల్లా అంకుశాపురం గ్రామం పంచాయతీ పరిధిలో జరుగుతున్న సాంబారి కృష్ణమూర్తి కృష్ణవేణి దంపతుల యొక్క కుమార్తె వివాహానికి హాజరై గురువారం రోజున పుస్తెమట్టెల కింద 5000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు బైకాని కొమరమ్మ లచ్చయ్య తనయుడు బైకానీ బాలరాజ్ యాదవ్ గారు అమ్మ నాన్న ఫౌండేషన్ ద్వారా కాంగ్రెస్ మండల శాఖ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఆయొక్క కుటుంబానికి ఎల్లవేళలా అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మండల శాఖ గ్రామ శాఖ సీనియర్ నాయకులు ఈ సందర్భంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన చేర్యాలకు చెందిన
## పోగుల శ్రీకాంత్ పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ జిల్లా:చేర్యాల పట్టణంలోని ఏడో వార్డుకు చెందిన పోగుల శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది విషయం తెలుసుకున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం రోజున వారి ఇంటికి వచ్చి ప్రస్తుత ఆరోగ్య స్థితి గురించి ఆరా తీశారు. మెరుగైన వైద్యం కోసం నీలిమ హాస్పిటల్ లో గాని నిమ్స్ లో గాని వైద్యం అందే విదంగా చూస్తానని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్ బాలురతో మద్యం అమ్ముతున్న వైన్స్ యాజమాన్యం







నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల్ మే 08( సాక్ష్యం న్యూస్ ) సంగారెడ్డి జిల్లా మనూర్ మండల కేంద్రంలోని బాలాజీ వైన్స్ ఇస్టారీతిగా నడుపుతున్నారు. నిబంధనలు తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా దోచుకుంటున్నారు. ఇష్టం వచ్చినట్లు ఆటోలలో బెల్ట్ షాపులకు తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వైన్స్లో 18 ఏళ్ల లోపు పిల్లలకు మద్యం విక్రయించరాదని నిబంధనలు ఉన్నప్పటికీ చిన్న పిల్లలకు మద్యం విక్రయిస్తున్నారు. అదేవిధంగా వైన్స్ ఆవరణలో స్నాక్స్ దుకాణం పెట్టి మైనర్ పిల్లలకు చేత స్నాక్స్ విక్రయాలు జరుపుతున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన మీడియాపై దౌర్జన్యం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడం దారుణంగా ఉందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా బాలాజీ వైన్స్ అరాచకాలు అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవం
### - ముఖ్యఅతిధిగా పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డా పల్లా







జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, శ్రీ నగేశ్వరి, శ్రీ సీతారామ చంద్రస్వామి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై, దేవతల దివ్య దర్శనం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్య క్రమాలు సమాజానికి శాంతిని, సౌభాగ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం
### ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 19మంది లబ్ధిదారులకు రూ.4,82,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆపదలో ఆసుపత్రిలో చేరిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చేర్యాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జంక్షన్ విస్తరణ
### - పనుల కొరకు వివిధ శాఖల అధికారులతో సమీక్ష




అల్వాల్ మే 8 (సాక్ష్యం న్యూస్) అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ సర్కిల్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జంక్షన్ అభివృద్ధి పనుల కొరకు ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, హార్టికల్చర్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి అల్వాల్ జంక్షన్ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, ఇఇ శ్రీకాంత్ డి ఈ రఘు, ఎ ఈ రవళి, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ ట్రాన్స్మిషన్ మేనేజర్ కృష్ణమాచారి, రమేష్, ఎలక్ట్రికల్ డి ఈ సుబ్బారెడ్డి, ఏడిఈ రామాచారి, 33కెవి డి ఈ సునీల్, బిఎస్ఎన్ఎల్ డి. ఈ. చంద్రశేఖర్, ఏం హెచ్ వో రజిని, ట్రాఫిక్ పోలీస్ ఎస్సై నవీన్ రెడ్డి,హార్టికల్చర్ ప్రవీణ, స్ట్రీట్ లైట్స్ స్రవంతి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డోలీ రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్, శోభన్, పరమేశ్ శ్రీనివాస్, అరుణ్,సురేష్ , శరణ్ గిరి, స్థానిక కాలనీవాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### షిర్డీ సాయిబాబా
## మందిరంలో పూజలు, అన్నదానం



కోదాడ మే 8 (సాక్ష్యం).మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో రామాపురం క్రాస్ రోడ్డులోని షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. ఖమ్మం జిల్లా అంబాపేట గ్రామ వాస్తవ్యులు చాగంటి నరేష్, వినా దంపతులు కుమారుడు యశ్విన్ శ్రీకర్ అన్నప్రాసన సందర్భంగా 300 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, గురవయ్య, శ్రీను, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, నర్సింహారావు పాల్గొన్నారు.


### ఉపాధి హామీ పథకంలో భాగంగా
## పాపన్నపేట పాచెరును సందర్శించిన ఏపీఒ మైపాల్ రెడ్డి






సాక్ష్యం (పాపన్నపేట మే 8) మండల కేంద్రమైన పాపన్నపేటలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పాపన్నపేటలో గురువారం రోజున ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి వివిధ సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను
## ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగామ జిల్లా చేర్యాల మండలకేంద్రంలోని వరుణ్ వైష్ గార్డెన్స్ లో గురువారం జరిగిన కమలయాపల్లి మాజీ సర్పంచ్ ఓరుగంటి అంజయ్య కుమారుడి వివాహ వేడుకల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను
## ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగామ పట్టణ కేంద్రం లోని వైష్ణవి గార్డెన్ లో గురువారం జరిగిన కేయూ కొమురయ్య సోదరి కుమార్తె విహహా వేడుకల్లో ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ వారంలోపు పనులను పూర్తి చేయాలి
### పనుల విషయంలో ఆలస్యం వహించొద్దు
### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగామ పట్టణంలోని గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సుధా సుగాణాకర్ రాజుతో కలిసి ఆయన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులను తొందరగా జూన్ వరకు పూర్తి చేయాలని అని అన్నారు. పనుల విషయంలో ఆలస్యం వహించొద్ధన్నారు. ప్రతి వారం వచ్చి పనులను పరిశీలిస్తానని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికులకు సెల్యూట్

– మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



సాక్ష్యం( పాపన్నపేట మే 8 భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా గర్విస్తున్నాను ఉగ్రవాదం ఉన్మాదం ఏ రూపంలో ఉన్న ఏ దేశంలో ఉన్న ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప ఏమాత్రం కూడా లాభం చేకూర్చేది కాదు ఖచ్చితంగా ఉగ్రవాదం అంతం కావాల్సిందే ఈ విషయంలో ప్రపంచ శక్తులన్నీ కూడా ఏకమై ఉగ్రవాదాన్ని అంతమందిస్తేనే శాంతి సామరస్యాన్ని నెలకొల్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తూ భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా ఈ దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరం కూడా ఈ దేశ రక్షణలో మనమందరం కూడా కలిసికట్టుగా ఈ భారతదేశం యొక్క స్వాతంత్రాన్ని అదేవిధంగా శాంతిని కోరే విధంగా ప్రపంచ దేశాలకు చాటి చెప్పినటువంటి భారత సైనికులకు హాట్సాఫ్ తలదించి సాష్టాంగ నమస్కారం చేస్తున్నాను.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

– ఇదొక సువర్ణ అవకాశం – జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 8 (సాక్ష్యం న్యూస్) తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైనఅభ్యర్థులు.. తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చుని...ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**అభ్యర్థుల అర్హతలు**

ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్) బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత

**దరఖాస్తు విధానం**

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

**ఫీజు వివరాలు**

ఓ.సి. అభ్యర్థులకు రూ.10,000/-
బి.సి. అభ్యర్థులకు రూ.5,000/-
ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500/-

లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని... అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు



## మంత్రి పొన్నం ప్రభాకర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్‌కి జన్మదినం సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హైదరాబాద్‌లోని వారి ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి పుష్పగుచ్ఛం అందజేస్తూ, ఆయనకు దీర్ఘాయుష్షుతో కూడిన ఆరోగ్యవంతమైన, విజయవంతమైన జీవితాన్ని కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొంటూ, ఆయన నాయకత్వం తరం కోసం ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.



## ఏపుగా పెరిగిన చెట్లను నరికివేస్తున్న విద్యుత్ అధికారులు




పర్వతగిరి మే8 (సాక్ష్యం న్యూస్ ) : పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వాలు చెప్తుంటే..విద్యుత్ అధికారులు మాత్రం విద్యుత్ తీగల కు చెట్లు అడ్డంగా ఉన్నాయంటూ వాటిని విచక్షణారహితంగా కొట్టివేస్తున్నారు. పర్వతగిరి మండలం కల్లెడ కొత్త బ్రిడ్జి దాటి ముందుకెళ్లాక రావురు కు వెళ్లేరహదారిలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరిగి పెద్దయ్యాయి. ప్రస్తుతం చెట్లు పెరిగి పెద్దవి కావడంతో విద్యుత్ తీగలకు చెట్లు అడ్డొస్తున్నాయంటూ విద్యుత్ అధికారులు మండల పరిషత్ అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సుమారుగా 50 చెట్లకు పైగా విచక్షణారహితంగా కర్ర కోత మిషన్ తెచ్చి మొదటికే కోసేశారు . ఈ రహదారి వెంట వెళ్లే ప్రయాణికులు ప్రజలు చెట్లను నరికి వేయడంపై విమర్శలు చేస్తున్నారు.


**ఎంపిడిఓ శంకర్ నాయక్ వివరణ**

ఈ విషయాన్ని విలేకరులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా చెట్లను తొలగించడం నేరమేనని, విద్యుత్ అధికారులు తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదని తెలిపారు. తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగించి ఉంటే బాగుంటుందని అన్నారు.

**ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్ వివరణ**

మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ అధికారులు చెట్లను మొదటికే నరికేస్తున్న విషయమై వర్ధన్నపేట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్ ను వివరణ కోరగా మా సెక్షన్ నుండి ఎవరు అనుమతి పొందలేదని, విద్యుత్తు అధికారులు మాత్రం కొమ్మలు కొట్టుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ నిధులతో పెట్టి పెంచిన చెట్లని, వాటిని కొట్టే అధికారం ఎవరికి లేదని, అవసరం ఉన్నవారు ముందస్తు అనుమతి తీసుకొని కొట్టుకోవాలని తెలిపారు. అనుమతి లేకుండా ఎవరైనా చెట్లను నరికినచో చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే పల్లా



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: వడ్డేపల్లి 100ఫీట్ రోడ్డున ఉన్న పొద్దుటూరి జ్యువల్ గార్డెన్ లో గురువారం జరిగిన సమీప బంధువు లెక్కల వేణు గోపాల్ రెడ్డి కూతురు మధులిక వివాహ వేడుక ల్లో ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే పల్లా



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : మడికొండ: మడికొండ లోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో గురువారం జరిగిన హన్మకొండ కు చెందిన చిదురాల సాయి ప్రకాష్ రెడ్డి కుమారుడు రామ్ రెడ్డి వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏసీబీ అధికారిగా బెదరింపులు

కూపీ లాగితే లేడీ పోలీస్ పాత్ర ఉన్నట్లు గుర్తింపు

విశాఖపట్నం,మే8(సాక్ష్యం): విశాఖపట్నంలో నకిలీ ఏసీబీ అధికారి కలకలం సృష్టించాడు.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెంన బలగా సుధాకర్ చాలాకాలం కిందట విశాఖలోని ఆదర్శనగర్ పాత డెయిరీఫారం వద్ద నివాసం ఉంటూ..రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ చక్రపాణిని కలిసి.. తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌నని పరిచయం చేసుకుని.. మీ ఆఫీస్‌లో అవినీతిపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, వాటిపై కేసు నమోదుచేయాల్సి ఉందంటూ బెదరించాడు.. అయితే, ఏసీబీ అధికారినంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి డబ్బులు డిమాండ్ చేసిన అతడిని విశాఖ పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు.. అయితే, నకిలీ ఏసీబీ అధికారి కేసులో సంచలన అంశాలు వెలుగు చూస్తున్నాయి.. నకిలీ ఏసీబీ అధికారి కేసులో ఊహించని ట్విస్ట్ వచ్చిం. నకిలీ ఏసీబీ వెనుక కిలాడీ లేడీ ఖాకీ ఉన్నట్టుగా అధికారులు చెబుతన్నారు.. ఆ కిలాడీ లేడీ ఖాకీ ఎవరో కాదు.. గతంలో నోట్ల మార్పిడి కేసులో సంచలనంగా మారిన రిజర్వుడు ఇన్స్పెక్టర్ స్వర్ణలత.. ఈ ఘటనతో లేడీ పోలీస్ స్వర్ణలత తన తీరు మార్చుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.. సస్పెండ్ అయ్యి జైలుకి వెళ్లొచ్చినా ఆమె వ్యవహార శైలిలో మార్పురాలేదు. మధురవాడ సబ్ రిజిస్టర్‌ను బెదిరించిన కేసులో ఈమె పాత్ర ఉందని తేల్చారు పోలీసులు... నకిలీ ఏసీబీ సుధాకర్ ను అడ్డుపెట్టుకొని డబ్బుల కోసం ఈ ఆగడాలకు గారట.. సుధాకార్ కాల్ లిస్ట్ ఆధారంగా స్వర్ణలత బండారం బట్ట బయలు అయినట్టు- అయ్యిం.. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు స్వర్ణలత.. ఈ వ్యవహారంలో వెలుగు చూడడంతో కిలేడీ లేడీ పోలీస్ పరారీలో ఉన్నారు. దీంతో, స్వర్ణలత కోసం పోలీసుల ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు..

## చంద్రబాబు సెక్యూరిటీపై రాజీపడొద్దు

– పూర్తి స్థాయిలో సెక్యురిటీ ప్రొటోకాల్స్ అమలు
– సెక్యూరిటీ వింగ్‌తో పాటు..జిల్లా ఎస్పీలకు డిజిపి ఆదేశాలు

అమరావతి,మే 8(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ- విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ- వింగ్ ఉన్నతాధికారులను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని.. ఎక్కడా రాజీ పడ వద్దని ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచన చేశారు. అలాగే జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లాల ఎస్పీలను ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి డీజీపీ హరీష్ కుమార్ తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తనదైన శైలిలో స్పంంచారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఎటు-వంటి ఇబ్బం కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకార చర్యలకు భారత్ గిన సంగతి తెలిసిందే. అనంతరం వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణతోపాటు- వీఐపీల భద్రతపై గురువారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగిం. ప్రస్తుత పరిస్థితులతోపాటు- తదుపరి తీసుకోవాల్సిన భద్రత చర్యలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం జరిగిం. ఈ సమీక్షా సమావేశానికి ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతోపాటు- పలువురు కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత విషయంపై కీలక సమీక్ష నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుం. ఆ క్రమంలో బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదు స్థావరాలపై దాడులు చేసిం. ఈ దాడుల్లో 100 మం వరకు మరణించినట్లు- కేంద్రం ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ చర్యలు అనంతరం కేంద్రం హోం మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కేంద్ర మంత్రి అమిత్ షా పలు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే.

## కడపలో మహానాడుకు చురుకుగా ఏర్పాట్లు

పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి వెల్లడి

కడప,మే 8(సాక్ష్యం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు- నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని నభూతో నభవిష్యత్తు అనే విధంగా నిర్వహిస్తామని కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వచ్చే అతిథుల కోసం వసతి ఏర్పాట్లు- పూర్తి చేసినట్లు- ఆయన తెలిపారు. గురువారం కడపలో శ్రీనివాసులు రెడ్డి విలేకరలతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి తొలి రోజు 40 వేల మంది అతిథులు హాజరవుతు న్నారన్నారు. 12 జిల్లాల నుంచి వచ్చే వారి కోసం వసతి ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ జిల్లాలో తొలిసారి పసుపు పండుగ మహానాడు జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం కమిటీ-లు వేసి వాటి ద్వారా మహానాడును విజయవంతం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎక్కడా ఎటువంటి సమస్య లేకుండా ఏర్పాట్లు- చేశామని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులను కలుపుకుని ఈ మహానాడును విజయవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నుంచి పూర్తి స్థాయి పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని లాడ్జిలు, కళ్యాణ మండపాలుతోపాటు- స్కూళ్లు అన్నింటిలో వసతి ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9063596644 ఏర్పాటు- చేసినట్లు- ఆయన వివరించారు. మహానాడు ముగింపు రోజు.. అంటే మూడవ రోజు ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## ప్రధాని మోడీ..ఓ అనికేత్: పవన్ ట్వీట్

అమరావతి,మే8(సాక్ష్యం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలన ట్వీట్ చేశారు. ప్రధాని మోదీని అనికేత్ అని అభివర్ణించారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమని తెలిపారు. తన సన్యాసి జీవితంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అనికేత్ అని పిలిచేవారని పవన్ అన్నారు. అనికేత్ అంటే ఇళ్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రధాని గురించి పవన్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'అనికేత్' – ఒక పేరు, ఒక సంకల్పం. తన సన్యాసి జీవితంలో, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీనియస్ అని సంబోధించారు.

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఏర్పాటు

ఆహ్వానం పలుకుతూ చంద్రబాబు ట్వీట్

అమరావతి,మే8(సాక్ష్యం): ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం ప్రకటించారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందంటూ ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5,800కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టు-బడి ప్రోత్సాహక కమిటీ-(÷ూఒఈ) కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలు పొందని సీఎం తెలిపారు. ఇ మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీ-లో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫొటోను సీఎం షేర్ చేశారు.

## జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుంది

– సంఘాన్ని బలోపేతం చేయండి
– రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



సిద్దిపేట, మే8(సాక్ష్యం):రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సూర్య దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సత్తు మహిపాల్ రెడ్డి తో పాటు వివిధ ప్రాంతాల సూర్య దినపత్రిక రిపోర్టర్లు, ఇతర జర్నలిస్టులు ఫెడరేషన్ చేరారు. వీరందరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు ప్రభుత్వం మారినా సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ లో చేరిన జర్నలిస్టులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్ చార్జి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా టీడబ్ల్యూజేఎఫ్ బలంగా ఉందని, ఇతర జిల్లాలకు ధీటుగా సిద్దిపేట జిల్లాలో బలపడేందుకు సభ్యత్వం పెంచాలని కోరారు. ఈ నెలాఖరులో సభ్యత్వం పూర్తి చేసి జిల్లా మహాసభకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు వరయోగుల మురళీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు, జిల్లా కార్యదర్శి మేకల ఎల్లయ్య, జర్నలిస్టులు కొమురయ్య, లింగం, రవి, ఐలేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షికి సంకెళ్లా.. అంటూ ప్ల కార్డులను పట్టుకొని నిరసన తెలియజేస్తున్న సాక్షి విలేఖరులు




చార్మినార్: మే8(సాక్ష్యం): సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఏపీ ప్రభుత్వం కేసులు నమోదు చేస్తూ వేధింపులకు గురి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ్ర్ష్ట సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రామచందర్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం బంజారాహిల్స్ లోని సాక్షి కార్యాలయంలో ప్ల కార్డులు పట్టుకొని ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్రికా తెచ్చకు భంగం కలిగే విధంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. నిజాన్ని నేర్పియంగా.. వాస్తవాలను పత్రిక ద్వారా పాఠకుల కళ్ళ ముందుంచుతున్న సాక్షి ఎడిటర్ పై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేయడం సరైనది కాదన్నారు. గతంలో కూడా సాక్షిపై అప్పటి ప్రభుత్వం కక్ష కట్టి చేసిన కక్ష సాధింపులను జర్నలిస్టులతో పాటు పాఠకులు తిప్పి కొట్టారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సాక్షికి పాఠకుల్లో పెరిగిన ఆదరాభిమానాలే ఇందుకు నిదర్శనం అన్నారు. తప్పుడు కేసులను వెంటనే విరమించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెచ్ యు జె సంయుక్త కార్యదర్శి పెండ్యాల లక్ష్మణరావు తో పాటు కార్యవర్గ సభ్యులు టంగుటూరి రాజేష్ కుమార్, షేక్ అలీ, విలేకరులు జలీల్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటుతున్న వారిపై కేసు నమోదు



కామారెడ్డి మే8(సాక్ష్యం):కామారెడ్డి పట్టణం జయశంకర్ కాలనీ ఔట్ స్కర్ట్ నందు కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం అందగా, ఎస్ఐ శ్రీరామ్ మరియు సిబ్బంది వెళ్లి రైడ్ చేసి పట్టుకోగా, ఆరుగురు వ్యక్తులను పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి నగదు 6200, రూపాయలు నాలుగు మోటార్ సైకిల్ నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకుని, ఆరుగురు వ్యక్తులైన బాదల్ సింగ్, విష్ణు సింగ్, మంజిత్ సింగ్, చందన్ సింగ్, అర్జున్ సింగ్, సమ్మయ్య అనే వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.



# టెస్టు జట్టు కెప్టెన్ ఎవరు?

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి సంచలనం సృష్టించాడు. రోహిత్ ఇప్పటికే టీ20 క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. ఇప్పుడు టెస్టు క్రికెట్ నుంచి కూడా తప్పుకుంటున్నట్టు ప్రకటించేశాడు. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు ముందు రోహిత్ ఈ ప్రకటన చేయడం అందరినీ ఆశ్చర్యపరించింది. రోహిత్ శర్మ తర్వాత భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ కాగల ఆటగాళ్లు ఎవరు అనే చర్చ మొదలైంది. గత సిరీస్‌ల ఓటమి తర్వాత టెస్టుల విషయంలో భారత్‌పై చాలా ఒత్తిడి ఉంది. అందుకే ఈ బాధ్యతలు చేపట్టే వాళ్లు ఆ ఒత్తిడిని తట్టుకొని జట్టును నడిపించాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత, టెస్ట్ జట్టుకు కెప్టెన్ అయ్యే ఛాన్స్ ఉన్న ఆటగాళ్లలో మొదటి స్థానంలో ఉన్నది జస్ప్రీత్ బుమ్రా. బుమ్రా టెస్ట్ జట్టుకు వైస్ కెప్టెన్ ఉన్నాడు. అతను 3 టెస్ట్ మ్యాచ్‌లకు కెప్టెన్‌గా కూడా చేశాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తన నాయకత్వంతో అందరినీ ఆకట్టుకున్నాడు. అందుకే బుమ్రా కెప్టెన్సీ రేసులో ముందు వరుసలో ఉన్నాడు. 2024-25లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్‌లో అతను భారత జట్టుకు నాయకత్వం వహించాడు. ఆ మ్యాచ్‌లో భారతదేశం 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. టీమ్ ఇండియా 'ప్రిన్స్' అని కూడా పిలుచుకునే శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకున్నాడు. చాలా తక్కువ సమయంలోనే భారత వన్డే జట్టులో వైస్ కెప్టెన్ స్థాయికి ఎదిగాడు. టీ20 ఫార్మాట్‌లో టీమ్ ఇండియా కెప్టెన్‌గా గిల్ చేశాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహిస్తున్నాడు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, తదుపరి ప్రపంచ ఛాంపియన్‌షిప్ సైకిల్‌కు సెలెక్టర్లకు కొత్త, యువ కెప్టెన్‌పై దృష్టి పెట్టే ఛాన్స్ ఉంది. ఆ కోణంలో చూసుకుంటే రాబోయే కొంతకాలంలో గిల్‌ను కొత్త కెప్టెన్‌గా సిద్ధం చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయని అంటున్నారు. 2025-26 సీజన్ కోసం శ్రేయస్ అయ్యర్ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి తిరిగి వచ్చాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా తరపున అయ్యర్ అత్యధిక పరుగులు(243) సాధించాడు. అయ్యర్లో ఐపీఎల్ లో కూడా చాలా కెప్టెన్సీ అనుభవాన్ని సంపాదించాడు. రిషబ్ పంత్ కూడా కెప్టెన్సీ రేసులో ఉంటాడు. అతని దూకుడు భారత టెస్ట్ జట్టుకు విజయవంతమైన కెప్టెన్‌గా మారడానికి సహాయపడుతుంది. రోహిత్ శర్మ 2013 నవబర్ 6న టెస్టు క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు. విండీస్‌తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ ద్వారా అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లోనే దుమ్ముదులిపాడు. 177 పరుగులు సాధించాడు. 2022లో టెస్టు కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్ నుంచి టెస్టు జట్టుకు కెప్టెన్‌గా వ్యవరిస్తున్నాడు. టెస్టు ప్లేయర్‌గా, టెస్టు జట్టు కెప్టెన్‌గా చాలా రికార్డులు రోహిత్ శర్మ పేరిట ఉన్నాయి. స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా ఉన్న ఏ సిరీస్‌ను కూడా రోహిత్ శర్మ ఓడిపోలేదు.

# నా కెరీర్ చివరి స్టేజీలో ఉంది

## వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు

## చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ

తన కెరీర్ చివరి స్టేజీలో ఉందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంగీకరించాడు. అయితే వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన తనకు లేదని, సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో సీఎస్కే విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ తన కెరీర్ చివరి దశలో ఉందని, రిటైర్మెంట్ సమయం దగ్గర పడిందని హింట్ ఇచ్చాడు. ప్రేక్షకులకు ధోని కృతజ్ఞతలు తెలిపాడు.గత నాలుగేళ్ల నుంచి ఐపీఎల్ ప్రారంభం, ముగింపు సమయాలలో చర్చకు వచ్చే అంశం ఎంఎస్ ధోని రిటైర్మెంట్. బుధవారం కేకేఆర్‌పై మ్యాచ్ తర్వాత ధోనీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఎల్లప్పుడూ అభిమానుల నుంచి ప్రేమ పొందుతున్నాను. వారు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారు. అయితే నా వయసు 42 ఏళ్లు అని మర్చిపోకండి. ఇప్పటికే సుదీర్ఘకాలం క్రికెట్ ఆడేశాను. చాలా మందికి నా చివరి మ్యాచ్ ఎప్పుడు అనేది తెలియదు (నవ్వుతూ..). కనుక అభిమానులు వచ్చి నా ఆట చూడాలనుకుంటున్నారని' అన్నాడు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. నేను కెరీర్ చివరి దశలో ఉన్నానన్న విషయాన్ని అంగీకరించక తప్పదు. ఈ వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. ఈ ఐపీఎల్ ముగిసిన తర్వాత 6 నుంచి 8 నెలలు కష్టపడి వర్కౌట్ చేస్తాను. నా శరీరం ఒత్తిడిని తట్టుకోగలదా, ఆడేందుకు సహకరిస్తుందా లేదా అని చూడాలి. అకానీ రిటైర్మెంట్‌పై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. అభిమానులు నాపై చూపే ప్రేమ, చూపించే ఆధరణ ఎన్నటికీ మరిచిపోలేదు" అని ధోనీ వ్యాఖ్యానించారు. మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. ఓ దశలో రెండు వందల మార్క్ దాటుతుందనిపించినా.. సీఎస్కే బౌలర్లు చివర్లో కట్టడి చేయడంతో కేకేఆర్ బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయారు. కేకేఆర్ కెప్టెన్ కెప్టెన్ అజింక్య రహానే (48) మరోసారి రాణించాడు. ఆల్ రౌండర్ ఆండ్రే రస్సెల్ (38) పరవాలేదనిపించాడు. మనీష్ పాండే ( 36 నాటౌట్) నెమ్మదిగా ఆడాడు. ఛేజింగ్ లో సీఎస్కే బ్యాటర్ల తడబాటుకు లోనయ్యారు. ఓపెనర్లు ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యారు. ఓ దశలో చెన్నై సూపర్ సూపర్ కింగ్స్ 60 పరుగులకే 5 వికెట్లు కోల్పోవడంతో ఓటమి ఖాయమని అంతా అనుకున్నారు. డెవాల్డ్ బ్రేవిస్ (52 పరుగులు, 25 బంతులు, నాలుగు సిక్సర్లు, నాలుగు ఫోర్లు) అర్ధశతకంతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. పవర్ హిట్టర్ శివమ్ దూబే (45 పరుగులు, 40 బంతులు, మూడు సిక్సర్లు, రెండు ఫోర్లు) 6వ వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం మ్యాచ్ ను సీఎస్కే వైపు తిప్పింది. మరో రెండు బంతులు మిగిలుండగానే 19.4 ఓవర్లలో 8 వికెట్లకు సీఎస్కే 183 పరుగులు చేసి కేకేఆర్ మీద ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ.. కెరీర్ చివరి దశలో ఉంది, అయితే నా వయసు 42 ఏళ్లు అని అంతా గుర్తుంచుకోవాలి. ఇప్పుడే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు. వచ్చే సీజన్ వరకు బాడీ సహకరిస్తే బరిలోకి దిగుతానని రిటైర్మెంట్ ఊహాగానాలకు మరోసారి చెక్ పెట్టాడు.





# క్లైమాక్స్‌కు చేరిన ఐపీఎల్ 2025 సీజన్

## నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫామ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ప్లేఆఫ్స్ రేస్ ఉత్కంఠభరితంగా మారింది. మే 8, 2025 నాటికి, కొన్ని జట్లు ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరికొన్ని జట్లు పోటీలో నిలిచేందుకు చివరి అవకాశాలను ఆశిస్తున్నాయి. క్రింద ప్రతి జట్టు యొక్క ప్రస్తుత స్థితి, ప్లేఆఫ్స్ అర్హత శాతం, మిగిలిన మ్యాచ్‌లు, అవసరమైన విజయాల వివరాలు ఉన్నాయి. ప్రస్తుతం 1వ స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 98.2% ఇక టాప్ 2 ఫినిష్: 73.6% గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను డిల్లీ క్యాపిటల్స్ (మే 11), లక్నో సూపర్ జెయింట్స్ (మే 14), %జం% చెన్నై సూపర్ కింగ్స్ (మే 18) న ఆడనుంది. కాగా ఈ మ్యాచుల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు సరిపోతుంది. 2 విజయాలు టాప్ 2 ఫినిష్ చేయవచ్చు. ప్రస్థుతం 2వ స్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేఆఫ్స్ అర్హత శాతం: 99.1% ఇక టాప్ 2 ఫినిష్: 69.0% గా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మిగిలిన మ్యాచ్‌లను లక్నో సూపర్ జెయింట్స్ (మే 9), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 13), కోల్కతా నైట్ రైడర్స్ (మే 17) న ఆడనుంది. కాగా ఈ మ్యాచ్ ల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 2 విజయాలు ఉంటే టాప్ 2 ఫినిష్‌ను దాదాపుగా నిర్ధారిస్తాయి. ప్రస్థుతం 3వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్లేఆఫ్స్ అర్హత శాతం: 88.0% ఇక టాప్ 2 ఫినిష్: 37.6% గా ఉంది. పంజాబ్ కింగ్స్ మిగిలిన మ్యాచ్‌లను డిల్లీ క్యాపిటల్స్ (మే 8), ముంబై ఇండియన్స్ (మే 11), రాజస్థాన్ రాయల్స్ (మే 16) న ఆడనుంది. పంజాబ్ కింగ్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తెంది. 1 విజయం బలమైన నెట్ రన్ రేట్ ఉంటే టాప్ 2 ఫినిష్‌కు సహాయపడుతుంది. ప్రస్తుతం 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 69.9% ఇక టాప్ 2 ఫినిష్: 13.3% గా ఉంది. ముంబై ఇండియన్స్ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 11), డిల్లీ క్యాపిటల్స్ (మే 15) తో ఆడనుంది. ముంబై ఇండియన్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా వెళ్తుంది, టాప్ 2 ఫినిష్‌కు రెండు విజయాలు అవసరం . ప్రస్థుతం 5వ స్థానంలో ఉన్న డిల్లీ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 42.6% గా ఉంది. ఇక టాప్ 2 ఫినిష్: 5.2% ఉంది. డిల్లీ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 8), గుజరాత్ టైటాన్స్ (మే 11), ముంబై ఇండియన్స్ (మే 15) తో ఆడనుంది. 3 విజయాలు ప్లేఆఫ్స్ ఆశలను నిలుపుతాయి, ప్రత్యక్ష పోటీదారులపై విజయాలు అవసరం. ప్రస్థుతం 7వ స్థానంలో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 0.7% గా ఉంది. టాప్ 2 ఫినిష్: 0.0% గా ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన మ్యాచ్‌లను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (మే 9), గుజరాత్ టైటాన్స్ (మే 14), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 18) న ఆడనుంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించాల్సి ఉంటుంది. అంతే కాదు నెట్ రన్ రేట్‌ను గణనీయంగా మెరుగుపరచాలి.

### నేను ఉన్నా రోహిత్‌ను తప్పించేవాడిని

#### మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి మంచి పని చేశాడని మాజీ చీఫ్ సెలెక్టర్, తెలుగు కామెంటేటర్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. తాను సెలెక్టర్‌గా ఉన్నా ఇదే చేసేవాడినని తెలిపారు. 12 ఏళ్ల టెస్ట్ కెరీర్‌కు రోహిత్ శర్మ బుధవారం వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. సింపుల్‌గా ఇన్‌స్టా స్టోరీలో రోహిత్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు. తనకు అండగా నిలిచిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రం కొనసాగుతానని చెప్పాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం హిట్ మ్యాన్ పొట్టి ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే.టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మకు మాజీ క్రికెటర్లు, సహచర ఆటగాళ్లు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తు మరింత మంచిగా ఉండాలని ఆకాంక్షించారు. అతని ఫ్యాన్స్ మాత్రం కాస్త నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానెల్‌లో మాట్లాడిన ఎమ్మెస్కే ప్రసాద్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించి మంచి పనిచేశాడు. 200 శాతం ఇది సరైన నిర్ణయం. ఎందుకంటే ఇంగ్లండ్ పర్యటనతో కొత్త డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ మొదలవుతుంది. ఇలాంటి సమయంలో ఫామ్‌లో లేని రోహిత్ శర్మను జట్టులో కొనసాగించడం సరికాదు.

### కెప్టెన్‌గా కేఎల్ రాహుల్..?

#### ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపికపై కసరత్తు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది. ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్టర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు.ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి. వర్క్‌లోడ్‌లో భాగంగా అతను రెండు టెస్ట్‌ల వరకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. కాబట్టి శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో ఒకరి టెస్ట్ కెప్టెన్సీ దక్కవచ్చు. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తే కేఎల్ రాహుల్‌కు టెస్ట్ కెప్టెన్సీ దక్కుతుంది. అలా కాకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటే శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు దక్కుతాయి.ఓపెనర్‌గా రోహిత్ శర్మ స్థానంలో సాయి సుదర్శన్ భారత జట్టులోకి రావచ్చు. అతనితో పాటు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్‌లు బ్యాటర్లుగా అవకాశం అందుకోనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కవచ్చు. పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా ఎంపికవచ్చు. జూన్ 20 నుంచి భారత్-ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. 2007 తర్వాత భారత్ ఇప్పటి వరకు ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవలేదు.





### టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన నితీష్ రాణా

#### రాజస్థాన్ జట్టులోకి లువాన్-డ్రే ప్రిటోరియస్

రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ 2025 చాలా దారుణంగా ఉంది. ఆ జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు రాజస్థాన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. నిజానికి నితీష్ రాణా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. నితీష్ రాణా స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన బలమైన ఆటగాడిని జట్టులో చేర్చారు.రాజస్థాన్ స్టార్ ఆటగాడు నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత రాజస్థాన్ రాయల్స్ 19 ఏళ్ల దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం ఆటగాడు లువాన్-డ్రే ప్రిటోరియస్‌ను జట్టులోకి చేర్చుకుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటికే ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఉన్నారు. ఇద్దరు లెఫ్టార్మ్ బ్యాటర్లు ఉండగానే.. మరో ఎడమచేతి వాటం బ్యాటర్ ను రాజస్థాన్ రాయల్స్ జట్టులో చేర్చుకుంది.లువాన్ ఇప్పటికే దక్షిణాఫ్రికా ప్రీమియర్ టీ20 క్రికెట్ లీగ్ అయిన %హా%20లో పార్ల్ రాయల్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. %హా%20 2025లో ప్రిటోరియస్ క్రికెట్ అభిమానులలో చాలా ఖ్యాతిని సంపాందించాడు. తన మొదటి ఎలైట్ ఫ్రాంచైజ్ టోర్నమెంట్ ఆడిన ఈ యువకుడు 166.81 స్ట్రైక్ రేట్‌తో 397 పరుగులు సాధించాడు. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు.ఈ టోర్నమెంట్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆటగాళ్ల గాయాలతో ఇబ్బంది పడుతోంది. కెప్టెన్ సంజు శాంసన్ కూడా గాయం కారణంగా అనని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఇది కాకుండా రాజస్థాన్ రాయల్స్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ కూడా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరంగా ఉన్నాడు.

### ముంబయి- పంజాబ్ మ్యాచ్ వేదికలో మార్పు

2025 ఐపీఎల్‌లో మే 11న ధర్మశాల వేదికగా జరగనున్న ముంబయి ఇండియన్స్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్ పై 'ఆపరేషన్ సిందూర్' ఎఫెక్ట్ పడింది. దేశంలో టెన్షన్ వాతావణం నెలకొన్న నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉత్తర భారత్‌లో ధర్మశాల సహా పలు ఎయిర్‌పోర్ట్‌లను తాత్కాలికంగా మూసివేసింది. దీంతో ముంబయి-పంజాబ్ మ్యాచ్ వేదిక మారింది.మే 11న జరగాల్సిన ఈ మ్యాచ్‌ను ఐపీఎల్ నిర్వాహకులు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియానికి షిఫ్ట్ చేశారు. ఈ విషయాన్ని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ పటేల్ ఈటీవీ భారత్‌తో తెలిపారు. దీంతో మ్యాచ్ నిర్వాహణపై క్లారిటీ వచ్చేసింది.





# సాక్ష్యం




## పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైన డిఫరెంట్ సస్పెన్స్ హారర్ థ్రిల్లర్ మూవీ "వృశ్చికం"

మంగపుత్ర, యశ్విక జంటగా నటిస్తున్న సినిమా "వృశ్చికం". ఈ చిత్రాన్ని శ్రీ ఆద్య నిర్మాణం బ్యానర్ పై శివరామ్ నిర్మిస్తున్నారు. మంగపుత్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో "వృశ్చికం" సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ పాల్గొని గౌరవ దర్శకత్వం వహించారు. నటులు కోసూరి సుబ్రహ్మణ్యం కెమెరా స్విచ్చాన్ చేయగా, సుప్రీంకోర్టు అడ్వకేట్ హబీబ్ సుల్తానా క్లాప్ ఇచ్చారు



హీరో, దర్శకుడు మంగపుత్ర మాట్లాడుతూ – నేను 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. నటుడిగా పవన్ కల్యాణ్ గారి జల్సా, గబ్బర్ సింగ్, సర్దార్ గబ్బర్ సింగ్ మూవీస్ తో పాటు బాహుబలి 1, 2 చిత్రాల్లో నటించాను. రాజమౌళి గారిని చూసి ఆయన దర్శకత్వానికి ఏకలవ్య శిష్యుడిగా మారాను. వృశ్చికం మూవీతో హీరోగా నటిస్తూ దర్శకుడిగా మారుతున్నాను. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటుంది. 3 షెడ్యూల్స్ లో 45 రోజుల్లో సినిమాను పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నా. రామచంద్రా పురం, భద్రాచలం, హైదరాబాద్ లో షెడ్యూల్స్ చేస్తాం. ఈ సినిమాను మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అడ్వాన్స్డ్ టెక్నాలజీతో మీ ముందుకు తీసుకొస్తాం. మా చిన్న చిత్రానికి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాం. అన్నారు.

హీరోయిన్ యశ్విక మాట్లాడుతూ – వృశ్చికం సినిమాలో హీరోయిన్ గా నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఈరోజు మా మూవీ ఓపెనింగ్ కు వచ్చి బ్లెస్ చేసిన పెద్దలు పరుచూరి గోపాలకృష్ణ గారికి ఇతర గెస్ట్ లకు థ్యాంక్స్. అన్నారు.

నటుడు కోసూరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ – వృశ్చికం సినిమాలో నేను ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాను. ఈ సినిమా ప్రారంభోత్సవానికి కెమెరా స్విచ్చాన్ చేయడం సంతోషంగా ఉంది. చిన్న చిత్రానికి మీ అందరి సపోర్ట్ కావాలి. మీడియా మిత్రులు మా వృశ్చికం మూవీని ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నా. అన్నారు.

సంగీత దర్శకుడు ప్రమోద్ మాట్లాడుతూ – వృశ్చికం సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలో మూడు పాటలు ఉంటాయి. సాంగ్స్ తక్కువే అయినా బీజీఎం కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. మంచి పాటలు, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నా. కొత్త తరహా కంటెంట్ తో వృశ్చికం సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.యాక్ట్రెస్ క్రాంతి బలివాడ మాట్లాడుతూ – వృశ్చికం సినిమా టైటిల్ చూస్తేనే ఎంతో ఆసక్తిక రంగా అనిపిస్తోంది. నేను నటిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా చాలా సినిమాలు చేశాను. ఈ టీమ్ లోని వారితో కూడా పనిచేశాను. మళ్లీ మేమంతా కలిసి ఈ సినిమాకు వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. అన్నారు.ఆర్ట్ డైరెక్టర్ సముద్రాల రవిచంద్ర మాట్లాడుతూ – వృశ్చికం సినిమా ఒక అద్భుతమైన కథతో మా డైరెక్టర్ మంగపుత్ర రూపొందిస్తు న్నారు. టెక్నీషియన్స్ గా మేము ఈ మూవీని వీలైనంత క్వాలిటీతో మీ ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఈ రోజు మా మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన పెద్దలు అందరికీ థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు.

## హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ శేఖర్ కమ్ముల కుబేర నుంచి ధనుష్ రష్మిక మందన బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ -శరవేగంగా జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్స్- జూన్ 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా సినిమా నుంచి సరికొత్త పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ధనుష్ రష్మిక మందన చిరునవ్వులతో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది.ఇప్పటికే సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సింగల్ పోయిరా మామ చార్ట్ బస్టర్ హిట్ అయింది. మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో ఉంది.'పోయిరా మామా' సాంగ్ తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్ కి చేరుకుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్ ను కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్ తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది.శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు.కుబేర జూన్ 20, 2025న తమిళం, తెలుగు, హిందీ, కన్నడ,మలయాళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## ఈనెల 15న రామ్ పోతినేని - మైత్రీ మూవీ మేకర్స్ చిత్రం టైటిల్ అనౌన్స్ మెంట్

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ లో ఓ సినిమా రూపొందుతోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. మే 15న రామ్ పోతినేని పుట్టినరోజు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన కొత్త సినిమా టైటిల్ అధికారికంగా అనౌన్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఇందులో సాగర్ పాత్రలో రామ్ పోతినేని, మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీ బోర్సే కనిపించనున్నారు. రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర తారాగణం. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్ : అవినాష్ కొల్లా, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: సిద్ధార్థ్ నూని, మ్యూజిక్: వివేక్ – మెర్విన్, సీఈవో: చెర్రీ, ప్రొడక్షన్ హౌస్: మైత్రి మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్స్: నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్, కథ – కథనం – దర్శకత్వం: మహేష్ బాబు పి.



## హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి

### జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్కి బిగ్ అప్డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷-లాట్ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్లో విజయవాడలో సెట్లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్గా వ్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, ÷ఎ÷ృ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్షా ఔరంగజేబ్గా విలన్ రోల్లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.






## క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్న యంగ్ టాలెంటెడ్ హీరో ధర్మ

"డ్రింకర్ సాయి" సినిమాలో నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు టాలెంటెడ్ హీరో ధర్మ. అందరి ప్రశంసలతో పాటు పలు అవార్డ్స్ కూడా దక్కించుకున్నారు. ఇప్పుడీ యంగ్ హీరో క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారు. నటుడిగా తనను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసేలా ఆ మూవీస్ ఉండబోతున్నాయి. వీటికి సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలో చేయబోతున్నారు హీరో ధర్మ. గతేడాది థియేటర్స్ లోకి వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుని మంచి విజయాన్ని సాధించింది. ఈ సినిమాలో హీరో ధర్మ తన డ్యాన్సులు, ఫైట్స్, యాక్టింగ్ తో అందరినీ మెప్పించాడు. సాయి పాత్రలో ధర్మ చేసిన పర్ ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. టీజింగ్, ఫన్, ఎమోషనల్ సీన్స్ లో మెచ్యూర్డ్ యాక్టింగ్ చేశాడు ధర్మ. తన నెక్ట్స్ మూవీస్ ను మరింత పర్ఫెక్ట్ గా ప్లాన్ చేస్తున్నాడీ యంగ్ హీరో. ఈ క్రమంలో ఇన్నోవేటివ్ స్క్రిప్ట్స్ లో నటించేందుకు, యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ తో పనిచేసేందుకు హీరో ధర్మ ఆసక్తిగా ఉన్నారు.

## ఇట్స్ న్యూ బిగినింగ్.. సమంత ఆసక్తికర పోస్ట్

ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్



చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

## ఆహా ఓటీటీ సూపర్ హిట్ వెబ్ సిరీస్ "త్రీ రోజెస్" సీజన్ 2 నుంచి హీరోయిన్ రాశీ సింగ్ గ్లింప్స్ రిలీజ్

ఈషా రెబ్బా, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ త్రీ రోజెస్. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ కు ఇప్పుడు సీజన్ 2 రాబోతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు.
ఈ రోజు త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి హీరోయిన్ రాశీ సింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ లో రాశీ సింగ్ క్యారెక్టర్ ను ట్రెడిషనల్ గా పరిచయం చేస్తూ, మోడరన్ గా టర్న్ అయిన ట్విస్ట్ చూపించారు. ఆమె ఎందుకు ట్రెడిషనల్ నుంచి మోడరన్ గా మారింది అనేది గ్లింప్స్ లో ఆసక్తి కలిగిస్తోంది. త్రీ రోజెస్ సీజన్ 2 లో ఒక రోజ్ గా రాశీ సింగ్ క్యారెక్టర్ ఆకట్టుకోనుంది. ఇప్పటికే త్రీ రోజెస్ సీజన్ 2 నుంచి రిలీజ్ చేసిన హీరోయిన్ ఈషా రెబ్బా, కుషిత కల్లపు గ్లింప్స్ లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది.



## ఆద్యంతం,ఆసక్తికరంగా "కర్మణ్యే వాధికారస్తే" ట్రైలర్ రిలీజ్ ఈవెంట్



బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్రన్ కీలక పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'కర్మణ్యేవాదికారస్తే' క్రైం ఇన్వెస్టిగేషన్ జానర్ లో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ నేడు(గురువారం) రిలీజైంది. 2.38 నిమిషాలు ఉన్న ఈ ట్రైలర్లో ఫైట్స్, గన్ ఫైరింగ్, రొమాన్స్, థ్రిలింగ్ వంటి సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మూవీ ట్రైలర్లో బీజీఎమ్ హైలెట్గా నిలుస్తోంది.

ఈ సినిమాలో ముఖ్యపాత్రల్లో బ్రహ్మాజీ, శత్రు,బెనర్జీ తదితరులు కనిపించను న్నారు. క్రైమ్ థ్రిల్లర్ గా రాబోతున్న ఈ చిత్రాన్ని డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ గారు ఉషస్విని ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. అమర్ దీప్ చల్లపల్లి డైరెక్టర్ గా చేస్తున్నారు.ఈ చిత్రానికి సంబంధించి ట్రైలర్ ను చిత్ర బృందం విడుదల చేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు ముఖ్య అతిథిగా హాజరై టీమ్ కి విషెస్ చెప్పారు.

హీరో మాస్టర్ మహేంద్ర మాట్లాడుతూ...."నాకు సినిమా చేయటం అంటే చాలా ఇష్టం. కానీ ఏదో ఒక కేరక్టర్ చేశాం అని అన్నట్లుగా కాకుండా మంచి కథలు చేయాలని నాకు అనిపిస్తుంది.అలా అనుకుంటున్న టైంలోనే ఈ సినిమాని నాకు చెప్పారు డైరెక్టర్ గారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా వుంటుంది.ఫస్ట్ హాఫ్ ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది, సెకండ్ హాఫ్ లో ఒక బాడీ లాంగ్వేజ్ ఉంటుంది.నాకు సినిమా తప్ప ఇంకా ఏమి తెలియదు. నాలాగా సినిమానే ప్రపంచం అనుకునే వాళ్ళకి ఇలాంటి ఒక డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ దొరకడం చాలా కష్టం. సినిమా మీద వున్న నమ్మకంతో ప్రొడ్యూసర్ గారు ఈ సినిమాను ముందుకు తీసుకువెళ్లారు.బ్రహ్మాజీ గారిని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగాను.ఈ సినిమాలో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా హ్యాపీ గా వుంది. థ్యాంక్ యూ.." అన్నారు.

బెనర్జీ గారు మాట్లాడుతూ.."కర్మణ్యే వాదికారిస్తే అనేది ఒక పాజిటివ్ అండ్ పవర్ ఫుల్ ఎమోషనల్ టైటిల్.టైటిల్ తోనే ఫస్ట్ పాజిటివ్ వైబ్ కనిపించింది, ఆ తర్వాత ఇప్పుడు పోస్టర్స్ చూస్తుంటే మరింత పెరిగింది. బ్రహ్మాజీ, శత్రు, మహేంద్ర అండ్ హీరోయిన్స్ వీళ్ళందరూ కూడా చాలా బాగా చేశారు. ట్రైలర్ చాలా బాగుంది. ట్రైలర్ చూస్తుంటే ఈ సినిమాలో ఇన్ డెప్త్ స్టోరీ ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ సినిమాలో కొత్త వాళ్ళు చేశారా లేదా పాత వాళ్ళు చేశారా అనేది కాకుండా ఎంత బాగా చేశారు అనేది ఈ సినిమాలో కనిపిస్తుంది. సినీ ఇండస్ట్రీలో కొత్త జనరేషన్ వాళ్లు చాలా చక్కగా ప్రోగ్రెసివ్ గా చేస్తున్నారు. కరోనా తరువాత సినిమాలు థియేటర్ వరకు వెళ్లడం కష్టమైపోతుంది అలానే సినిమాలు చచ్చిపోతున్నాయి. కొన్ని సినిమాలు మాత్రం చిన్నవి పెద్దవి అన్న తేడా లేకుండా మంచి సక్సెస్ ని అందుకుంటున్నాయి. ఈ సినిమా కూడా అలాగే సక్సెస్ అవుతుంది అని నేను అనుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్." అని అన్నారు
హీరోయిన్ మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా మిత్రులకు చాలా థ్యాంక్స్. ఈ స్టేజ్ నాకు చాలా స్పెషల్ ఎందుకంటే ఇది నా ఫస్ట్ డెబ్యూ సినిమా. నన్ను నమ్మి నామీద నమ్మకంతో ఇలాంటి ఒక చాలెంజింగ్ రోల్ ఇచ్చినందుకు డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ ఇద్దరికీ చాలా థాంక్స్. మహేందర్ తో కలిసి నటించడం చాలా బాగుంది. మా సినిమాని అందరూ సపోర్ట్ చేయాలి ఎందుకంటే ఒక మంచి సినిమా నీ ముందుకు తీసుకు వస్తున్నాం. ట్రైలర్ కూడా చాలా బాగుంది సో ప్లీజ్ సపోర్ట్ అవర్ ఫిలిం." అని అన్నారు
బ్రహ్మాజీ గారు మాట్లాడుతూ.."అందరికీ నమస్కారం. ముందుగా ఒక విషయం గురించి మాట్లాడుకోవాలి. అదే ఆపరేషన్ సింధూర్.. ఇలాంటి ఒక స్పెషల్ రోజున పాత్రికేయ మిత్రులను కలవడం చాలా ఆనందంగా ఉంది . ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంటుంది. శత్రువులు ఎక్కడో ఉండరు మన చుట్టూనే మన ఇంట్లోనే ఉంటారు అని ఒక చక్కటి కాన్సెప్ట్ తో డైరెకర్ గారు ఈ సినిమాని మన ముందుకు తీసుకువస్తున్నారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొత్తలో సినిమా మీద ఒపీనియన్ చాలా తక్కువగా ఉండేది కానీ రోజురోజుకీ షూటింగ్ టైంలో ఈ కంటెంట్ చూస్తే చాలా ఆశ్చర్యం కలిగింది. కంటెంట్ ఏంటి ఇంత బాగుంది అనిపించింది. ఇందులో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఇకపోతే క్లైమాక్స్ చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. డైరెక్టర్ అండ్ ప్రొడ్యూసర్ ఇద్దరు కూడా ఎంతో ఫ్యాషన్ ఉన్న వ్యక్తులు. ఈ మధ్యకాలంలో కంటెంట్ వున్న చిన్న సినిమాలే ఎక్కువగా ఆడుతున్నాయి. కాబట్టి ఈ సినిమా కూడా మీకు నచ్చుతుంది అని అనుకుంటున్నాను. జైహింద్.." అని అన్నారు

డైరెక్టర్ మాట్లాడుతూ.."ఈ సినిమా చేయడం కోసం చాలా కష్టపడ్డాను. ట్రైలర్ చూస్తే మీకే అర్థమవుతుంది. సినిమా కూడా అంతే బాగుంటుంది. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ కు కూడా ఎంతో ప్రత్యేకత ఉంటుంది. ఇందులో నటించిన ప్రతి ఒక్కరికి కూడా చాలా ధన్యవాదాలు. నామీద నమ్మకంతో ఈ సినిమాకి ప్రొడ్యూసర్ గా మారి ఇంతమంచి కంటెంట్ ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్న ప్రొడ్యూసర్ గారికి కూడా నా ధన్యవాదాలు. దయచేసి అందరూ థియేటర్ కి వెళ్లి ఈ సినిమాని చూడవలసిందిగా కోరుతున్నాను. మంచి కంటెంట్ ఉన్న సినిమాని మీ ముందుకు తీసుకు వస్తున్నాం అందరూ సపోర్ట్ చేస్తారు అని భావిస్తున్నాను."అని అన్నారు

ప్రొడ్యూసర్ మాట్లాడుతూ.."డైరెక్టర్ నాకు కథ చెప్పినప్పుడు నాకు చాలా బాగా నచ్చింది. కాబట్టి ఈ సినిమా కోసం ఎలాంటి కాంప్రమైజ్ అవ్వకుండా సినిమాని ఒక మంచి ప్రోడక్ట్ గా బయటికి తీసుకురావాలి అని నా వంతు కృషి నేను చేశాను. ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి ఇక్కడికి వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ ప్రభువు గారికి ప్రత్యేకించి ధన్యవాదాలు.ఈ సినిమాని ఒక చిన్న సినిమాగా కాకుండా ఒక మంచి కంటెంట్ ఉన్న సినిమాగా మీరు ఆదరిస్తారు అని నేను గట్టిగా నమ్ముతున్నాను. థాంక్యూ.."అని అన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు మాట్లాడుతూ.."ఈ రోజుల్లో సినిమా అనేది థియేటర్ల వరకు వెళ్లాలి అంటే ఎంతో కష్టపడాల్సి వస్తుంది. ఒక మంచి కంటెంట్ ఉంటే అది చిన్న సినిమానా లేక పెద్ద సినిమానా అనే భేదం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. కరోనా తరువాత సినిమా ఇండస్ట్రీ కోలుకోలేని దెబ్బ తింది. ఇప్పుడిప్పుడే జనాలు మళ్ళీ థియేటర్లకి వచ్చి సినిమాలను చూస్తున్నారు. ఇకపోతే బ్రహ్మాజీ ఒక సీనియర్ ఆర్టిస్టుగా కాకుండా ఇందులో తనకు ఇచ్చిన పాత్రకు 100% న్యాయం చేశాడు. అలానే చైల్డ్ ఆర్టిస్ట్ గా వచ్చిన మహేందర్ ఒక మంచి పాత్ర పోషించాడు. ఇందులో ఉన్న కంటెంట్ కూడా చాలా బాగుంది. ఈరోజు కంటెంట్ సినిమాను బతికిస్తుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కాబట్టి ఈ సినిమా కూడా ప్రేక్షకుల మన్నను పొందుతుంది అని నేను భావిస్తున్నాను. ఇందులో యాక్ట్ చేసిన ప్రతి ఒక్కరికి ఆల్ ద బెస్ట్.." అని అన్నారు. మధుర శ్రీధర్ గారు మాట్లాడుతూ ట్రైలర్ బాగా నచ్చింది ట్రైలర్, టీజర్, ఆడియో మా మధుర ఆడియోలో రిలీజ్ చేయడం చాలా సంతోషగా వుంది బ్రహ్మాజీ గార్కి అభినందనలు తెలుపుతూ ఎక్సక్యూటివ్ ప్రొడ్యూసర్ సురేంద్ర గారు నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లాడానికి ఎంతో శ్రమిస్తూ నన్ను ప్రతి రోజు ఫాలోప్ చేస్తున్నారు ఈ మూవీ ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756